అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

epaper. aksharakalam. com
# అక్షర కలం
తెలుగు దినపత్రిక
aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 151 | 23-08-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00



## హర్మ్యూజ్‌పై ట్రంప్ కొత్త మెలిక

పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసాయి తారా స్థాయికి చేరేలా ఉన్నాయి. హర్మూజ్ జలసంధి విషయంలో ఇరుదేశాలు పట్టువీడకపోవడమే అందుకు కారణం. హర్మూజ్‌ను తమ భూభాగంగా ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌పై ఆర్థికపరమైన ఆంక్షలు విధిస్తామని హెచ్చరించారు. అయినా సరే ఇరాన్ మాత్రం వెరవడం లేదు.

వివరాలు 2లో..




## 75 దేశాలకు వీసాల నిలిపివేత నిర్ణయం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు స్థానిక కోర్టుల్లో షాక్ తగిలింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, రష్యా సహా మొత్తం 75 దేశాల పౌరులకు తమ దేశ ఇమిగ్రెంట్ వీసా ప్రాసెసింగ్‌ను నిలిపి వేయాలని ఈ ఏడాది జనవరిలో ట్రంప్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని న్యాయస్థానం కొట్టేసింది.

## హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన

# కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు

### సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశం

2 లో..



తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధులు కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంబ్రిడ్జ్ ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది.



## రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం మోకాలడ్డు

### సిఎం అమెరికా పర్యటన తిరస్కరించడం నిరంకుశం

### మంత్రి పొన్న ప్రభాక్ విమర్శలు

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందంటూ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశీ పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్తే అనుమతి నిరాకరించడం కేంద్రం నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సందర్భంగా కేంద్రం తీరుపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. దీనిపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పల్లె పల్లెలెకు పొన్నం అన్న- ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో మంత్రి పొన్నం పర్యటించారు.

## నిషేధిత జాబితా పేరుతో వేధింపులు



2

నిషేధిత జాబితా పేరుతో ప్రజల భూములను కబ్జా చేసే హక్కు ఎవరు ఇచ్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇది 30శాతం కమిషన్ సర్కార్ అని ప్రజలే అంటున్నారని తెలిపారు. హైదరాబాద్ బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీ గణపతి కాలనీ, హేమానగర్ కాలనీలకు చెందిన వందలాది మంది 22ం బాధితులు వచ్చి తమ ఆవేదన చెబుతుంటే గుండె కలిచివేసిందని అన్నారు.



2

## యూపి ఎన్నికల్లో పటిష్ట చర్యలు యోగి సహా 52 మంది నేతలకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు



2

### సచివాలయం ముందు పెద్ద గుంత

లంకె బిందల కోసం తవ్వారా అంటూ కేటిఆర్ సెటైర్లు



2

## హేజో లేబొరేటరీస్ కెమికల్ కంపెనీలో పేలుడు

### గచ్చిబౌలిలో కుప్పకూలిన

## ఏడంతుస్తుల భవనం

2



గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. రమణారెడ్డి అనే మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

## హార్మూజ్‌పై ట్రంప్ కొత్త మెలిక

### ఇరాన్‌కు సాయం చేసే దేశాలపై ఆంక్షలు

వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి

పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసాయి తారా స్థాయికి చేరేలా ఉన్నాయి. హార్మూజ్ జలసంధి విషయంలో ఇరుదేశాలు పట్టువీడకపోవడమే అందుకు కారణం. హార్మూజ్‌ను తమ భూభాగంగా ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌పై ఆర్థికపరమైన ఆంక్షలు విధిస్తామని హెచ్చరించారు. అయినా సరే ఇరాన్ మాత్రం వెరవడం లేదు. మరోసారి తమను భయపెట్టాలని చూస్తే విధ్వంసకరంగా బదులిస్తామని పేర్కొంది టెహ్రాన్. ఆరు నెలలకు పైగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభాం చూపిస్తోంది ఇరాన్ ? ఇజ్రాయేల్ ? అమెరికా యుద్ధం. అంతర్జాతీయ జల రవాణాలో కీలకమైన హార్మూజ్ జలసంధిపై ఇరాన్ పట్టు వదులుకునేందుకు సిద్ధంగా లేకపోవడం.. అమెరికా మాత్రం ఆ జలసంధిని తమ భూభాగంగా ప్రకటించడం తాజాగా మరింత ఉద్రిక్తతలకు ఆజ్యం పోశాయి.

## 75 దేశాలకు వీసాల నిలిపివేత నిర్ణయం

### ట్రంప్ సర్కార్ నిర్ణయాన్ని కొట్టివేసిన న్యాయస్థానం

వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు స్థానిక కోర్టులో షాక్ తగిలింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, రష్యా సహా మొత్తం 75 దేశాల పౌరులకు తమ దేశ ఇమిగ్రెంట్ వీసా ప్రాసెసింగ్‌ను నిలిపివేయాలని ఈ ఏడాది జనవరిలో ట్రంప్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని న్యాయస్థానం కొట్టేసింది. ఈ ప్రకటన ఫెడరల్ వలస చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి జీనెట్ వెల్లడించారు. వలస వీసాల విషయంలో కాన్సులర్ అధికారుల జోక్యంపై విదేశాంగ కార్యదర్శికి ఉన్న అధికారాన్ని ఆ చట్టం తొలగించిందన్నారు. వారి వీసాలను నిలిపివేసే అధికారం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. 75 దేశాల వ్యక్తులు అమెరికా ప్రజల నుంచి ఆమోదయోగ్యం కానంత అధికంగా సంక్షేమ ఫలాలు పొందుతున్నారు! అందుకే వారికి ఇమ్మిగ్రెంట్ వీసా ప్రాసెసింగ్‌ను నిలిపివేయాలని నిర్ణయించాం. కొత్త వలసదారులు అమెరికన్ల సంపదను సంగ్రహించకుండా రక్షణ కల్పించేంతవరకూ, వారు మాకు భారంగా మారరని నిర్ధారణ అయ్యేంతవరకూ ఈ నిలిపివేత అమల్లో ఉంటుంది. ట్రంప్ సర్కారు ఎప్పుడూ అమెరికా ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తుంది‘ అని ఆ దేశ విదేశాంగ శాఖ అప్పట్లో పేర్కొన్న విషయం తెలిసిందే.

## రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం మోకాలడ్డు

### సిఎం అమెరికా పర్యటన తిరస్కరించడం నిరంవకుశం

### మంత్రి పొన్న ప్రభాక్ విమర్శలు




సిద్ధిపేట, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందంటూ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశీ పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్తే అనుమతి నిరాకరించడం కేంద్రం నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సందర్భంగా కేంద్రం తీరుపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. దీనిపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పల్లె పల్లెలెకు పొన్నం అన్న- ప్రజా పాలన’ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో మంత్రి పొన్నం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెబుతున్న ’వికసిత్ భారత్-2047’ లక్ష్యం నెరవేరాలంటే ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణకు న్యాయంగా రావాల్సిన ఆర్థిక సహకారం, నిధుల విషయంలో కేంద్రం సానుకూలంగా వ్యవహరించాలని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల కోసం రాష్ట్ర బీజేపీ నాయకులు ఎందుకు గళమెత్తడం లేదని మంత్రి ప్రశ్నించారు. కేంద్రం పక్క రాష్ట్రాలకు నిధులు ఇస్తున్నప్పుడు తెలంగాణకు నిధులు ఎందుకు ఇవ్వడం లేదని వారిని సూటిగా ప్రశ్నించారు. ÷ాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రయోజనాల కోసం కేంద్రంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కేంద్రం కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ’ప్లలె ప్లలెకు పొన్నం అన్న- ప్లలె ప్లలెలో ప్రజా పాలన’ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రజలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మంత్రి పొన్నం వెల్లడించారు.

## నిషేధిత జాబితా పేరుతో వేధింపులు

### ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారం ఎక్కడిది

### ఉప్పల్ బాధితులతో హరీష్ రావు

హైదరాబాద్,

నిషేధిత జాబితా పేరుతో ప్రజల భూములను కబ్జా చేసే హక్కు ఎవరు ఇచ్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇది 30శాతం కమిషన్ సర్కార్ అని ప్రజలే అంటున్నారని తెలిపారు. హైదరాబాద్ బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీ గణపతి కాలనీ, హేమానగర్ కాలనీలకు చెందిన వందలాది మంది 22ఎ బాధితులు వచ్చి తమ ఆవేదన చెబుతుంటే గుండె కలిచివేసిందని అన్నారు. సర్వే నంబర్ 215, 215 పార్ట్‌లలో 30 ఏళ్లుగా ఎలాంటి వివాదాలు లేకుండా సుమారు 1,500 కుటుంబాలు నివసిస్తున్న ఇళ్లను రాత్రికి రాత్రే కాంగ్రెస్ ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద 22ఎ నిషేధిత జాబితాలో చేర్చడం అత్యంత దుర్మార్గమని హరీశ్‌రావు మండిపడ్డారు. కష్టాల్లో ఉన్నప్పుడు ఇల్లు అమ్ముకుందామని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే.. ఆస్తి ప్రొహిబిషన్‌లో ఉందన్న విషయం తెలియడంతో కాలనీ వాసులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని అన్నారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయిన ఇళ్లను అడ్డుపెట్టుకుని ప్రజలపై ఒత్తిడి తెచ్చి 30 శాతం కమీషన్లు దండుకునేందుకే ఇలాంటి కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా కోడై కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలకు ఇప్పుడు 22ఎ భయం చూపిస్తూ, బినామీలతో సెటిల్మెంట్లు చేసుకునే దందాకు తెరలేపారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. దీనికి మీ సమాధానం ఏంటని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బోడుప్పల్ కాలనీ వాసులు సహా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాధితులందరూ అధైర్యపడవద్దు. ఈ వసూళ్ల సర్కార్ మెడలు వంచైనా సరే మీ ఆస్తులను కాపాడే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. మాటలు పక్కనబెట్టి, తక్షణమే ఆయా కాలనీలను 22ఎ నిషేధిత జాబితా నుంచి తొలగించి, బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే బాధితుల పక్షాన బీఆర్ఎస్ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు: సీఎం రేవంత్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధులు కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంబ్రిడ్జ్ ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న మానవ వనరులు, సాంకేతిక సామర్థ్యాలు, పరిశ్రమలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై కూడా సమావేశంలో వివరించారు. అదేవిధంగా సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ కార్యక్రమాలు, స్టార్టప్‌ల అభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకత్వం, అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ఇరుపక్షాలు చర్చించాయి. తెలంగాణ యువతలో ఉన్న ప్రతిభను ప్రపంచస్థాయి వేదికలకు తీసుకెళ్లేందుకు కేంబ్రిడ్జ్ సహకారం అందించడంపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు ఉన్న అవకాశాలపై కేంబ్రిడ్జ్ విద్యావేత్తలు సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, భాగస్వామ్యాన్ని ఆచరణలోకి తీసుకురావాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చేయడంతో పాటు తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

## సచివాలయం ముందు పెద్ద గుంత

### లంకె బిందల కోసం తవ్వారా అంటూ కెటిఆర్ సెటైర్లు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్‌లోని రోడ్ల దుస్థితికి సంబంధించిన ఓ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఏకంగా తెలంగాణ సచివాలయం ముందే పెద్ద గుంత తవ్వి అలాగే వదిలేయడంపై ఓ నెటిజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ భారీ గుంతను చూపిస్తూ ఎక్స్‌లో చేసిన పోస్టుపై ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ పోస్టుపై స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. రేవంత్ సర్కార్‌పై సెటైర్లు వేశారు. సెక్రటేరియట్ ముందే ఇంత పెద్ద గుంత ఉంది. ఎవరైనా సెక్రటేరియట్ చూసుకుంటూ వస్తే ఈ గుంతలో పడి ఛస్తారని ఆందోళన వ్యక్తం చేశాడు. ఇంతమంది పోలీసులు వెళ్తుంటారు. ఇంతమంది జనాలు వెళ్తుంటారు.. అలాంటి చోట ఏంటి గుంతనా అని ప్రశ్నించారు. సీఎం గారూ హుస్సేన్ సాగర్‌ను ఇక్కడ కూడా పెట్టాలని అనుకుంటున్నారా? అని వ్యంగ్యంగా ప్రశ్నించారు. రోజూ ఎంతోమంది తిరుగుతుంటారు.. దీన్ని క్లోజ్ చేద్దామన్న రెస్పాన్సిబిలిటీ ఉండదా? జీహెచ్ఎంసీ వాళ్లు రోడ్లపై తిరుగుతూ చూడరా? అస్తమానం ఎవరో ఒకరు కంప్లయింట్ ఇస్తేనే తెలుస్తుందా? అని నిలదీశారు. వీలైనంత తొందరగా దీనిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. అంతేకాకుండా.. లోపల ఇలాంటివి చాలా ఉన్నాయ్.. లోపల దాచిపెట్టాం అని జీహెచ్ఎంసీ అన్నట్లుగా క్యాప్షన్ పెట్టాడు. పోస్టు వైరల్‌గా మారడంతో హైదరాబాద్ రోడ్ల పరిస్థితి, కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే కేటీఆర్ కూడా స్పందించారు. లంకెబిందెల కోసం తవ్వుతున్నారేమో అని వ్యంగ్యంగా కామెంట్ పెట్టారు. దీనికి నవ్వుతున్న ఎమోజీని కూడా జత చేశారు. దీంతో కేటీఆర్ కామెంట్ కూడా వైరల్‌గా మారింది.

## యూపి ఎన్నికల్లో పటిష్ట చర్యలు

### యోగి సహా 52మంది నేతలకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఉత్తరప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్య నేతలకు బు÷-లలెట్ ప్రూఫ్ జాకెట్లను అందజేశారు. సుమారు 52 మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఒక్కొక్క బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్ ఖరీదు సుమారు 10 లక్షలు ఉన్నట్లు భావిస్తున్నారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, బీఎస్పీ చీఫ్ మాయావతికి కూడా ఆ జాకెట్లను అందజేశారు. భద్రతలో భాగంగా ఈ చర్యలు చేపట్టారు. వీరితో పాటు ఆ జాబితాలో 11 మంది మంత్రులు ఉన్నారు. సంజయ్ నిషాద్, నంద్ గోపాల్ గుప్తా, ఓం ప్రకాశ్ రాజ్‌భర్, బీజేపీ నేత అపర్ణయాదవ్ ఉన్నారు. తొలి దశలో 8 మందికి , రెండో దశలో 44 మందికి జాకెట్లను అందజేశారు. బీజేపీ నేతలు స్వతంత్ర దేవ్ సింగ్, జైవీర్ సింగ్, మహేంద్ర సింగ్‌కు కూడా జాకెట్లు ఇచ్చారు. యూపీలోని సుమారు 98 మంది ఇతర ముఖ్య నేతలకు ప్రత్యేకమైన భద్రతను కల్పించనున్నారు.

## హేజో లేబొరేటరీస్ కెమికల్ కంపెనీలో పేలుడు

### ఇద్దరు కార్మికుల మృతి..క్షతగాత్రులను హైదరాబాద్‌కు తరలింపు

యాదాద్రి భువనగిరి,

యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. భూదాన్ పోచంపల్లి మండలం దోతిగూడెం శివారులోని హేజో లేబొరేటరీస్ కెమికల్ కంపెనీలో రియాక్టర్ భారీ శబ్దంతో పేలింది. శుక్రవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా.. మరో పది మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. కంపెనీలోని సి-బ్లాక్‌లో నైట్ షిఫ్ట్‌లో 18 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. రియాక్టర్ వద్ద పనులు జరుగుతుండగా ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. క్షణాల్లో మంటలు వ్యాపించడంతో కార్మికులు భయంతో పరుగులు తీశారు. పేలుడు ధాటికి పెద్దవూర మండలానికి చెందిన చిన్న నాగిరెడ్డి, ఖమ్మం జిల్లాకు చెందిన నాగన్న బోయిన నరేష్‌కుమార్ మృతి చెందారు. రియాక్టర్ సమీపంలో పనిచేస్తున్న మరో పది మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. రియాక్టర్ పేలిన శబ్దం భారీగా వినిపించడంతో పరిసర గ్రామాల ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఏం జరిగిందో తెలియక కొందరు ఇళ్ల నుంచి బయటకు వచ్చి రోడ్లపైకి పరుగులు తీశారు. ప్రమాదం గురించి తెలుసుకున్న స్థానికులు పెద్ద సంఖ్యలో కంపెనీ వద్దకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే చౌటుప్పల్ రూరల్ సీఐ సతీష్‌రెడ్డి, ఎస్సై జగన్ పోలీసు సిబ్బందితో ఘటనాస్థలికి చేరుకున్నారు. చౌటుప్పల్, హయత్‌నగర్ నుంచి ÷ర్ ఇంజిన్లు వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. హేజో లేబొరేటరీస్‌లో వరుసగా ప్రమాదాలు చోటుచేసుకోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత జూలై 16న రసాయన వాయువులు పీల్చడంతో అనంతపురం జిల్లా సింగనమల మండలం ఉలికల్లు గ్రామానికి చెందిన ఆలుమూరు కృష్ణారెడ్డి (42) అనే కార్మికుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఆ ఘటన జరిగి నెల రోజులు కూడా పూర్తికాకముందే తాజాగా రియాక్టర్ పేలడంతో భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రమాదం తర్వాత కంపెనీ పరిసరాల్లో దుర్వాసన వస్తోందని స్థానికులు చెబుతున్నారు. కంపెనీ ఆవరణలో మురుగునీరు చేరి ఉండటంతో పరిసర ప్రాంతాల్లో దుర్గంధం వ్యాపిస్తోందని ఆరోపిస్తున్నారు. ఈ దుర్వాసన కారణంగా కొందరికి తలతిరగడం, వాంతులు వంటి ఇబ్బందులు ఎదురైనట్లు చెబుతున్నారు. కెమికల్ కంపెనీలో వరుస ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు తగిన స్థాయిలో పర్యవేక్షణ చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రియాక్టర్ పేలుడు, గతంలో కార్మికుడి మృతి ఘటనల నేపథ్యంలో కంపెనీలో భద్రతా ప్రమాణాలను అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించాలని కోరుతున్నారు.

## గచ్చిబౌలిలో కుప్పకూలిన ఏడంతుస్తుల భవనం

### ఇద్దరు మృతి..మరొకరికి తీవ్ర గామాలు

హైదరాబాద్,

గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. రమణారెడ్డి అనే మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. అయితే, నాలాను ఆనుకుని 50 గజాల్లో అక్రమంగా ఈ భవనాన్ని నిర్మించారు. ఈ నిర్మాణం కూలిన పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌పై శకలాలు పడ్డాయి. భయంతో పక్కనే ఉన్న హాస్టల్లోకి విద్యార్థులు పరుగులు తీశారు. ఈ సంఘటన స్థలానికి హైడ్రా, డీఆర్ఎఫ్ టీమ్స్ చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. సీఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఈ భవనం నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గతంలో ఈ నిర్మాణానికి సీఎంసీ టౌన్ ఎ÷-లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. క్షేత్రస్థాయిలో టౌన్ ఎ÷-లానింగ్ అధికారులకు ముడుపులిచ్చి ఈ భవనాన్ని యజమాని నిర్మిస్తున్నట్లు సమాచారం. క్రమంగా బిల్డింగ్ నిర్మాణాన్ని ఖాజా అనే వ్యక్తి చేపట్టాడు. అంజయ్య నగర్‌లో అత్యంత ప్రమాదకర స్థాయిలో భవనాల నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఖాజా నిర్మిస్తున్న అక్రమ భవనంపై పలుమార్లు పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు ఫిర్యాదు చేశారు. అయిన హైడ్రా, సీఎంసీ సిబ్బంది పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెండేళ్ల క్రితం ఇదే అంజయ్య నగర్‌లో ఐదు అంతస్తుల భవనం పక్కకు ఒరిగింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆర్ఎఫ్‌సీఎల్ షట్‌డౌన్‌పై తక్షణమే జోక్యం చేసుకోవాలి .. కేంద్రానికి మంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్,

రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) షట్‌డౌన్‌పై తక్షణమే జోక్యం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. దీని వల్ల సుమారు 10 రోజుల పాటు యూరియా ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో యూరియా డిమాండ్ అధికంగా ఉన్న వేళ ఈ షట్‌డౌన్ ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాకు మంత్రి తుమ్మల లేఖ రాశారు. గత ఖరీఫ్ సీజన్‌లో 112 రోజుల పాటు ఆర్ఎఫ్‌సీఎల్‌లో యూరియా ఉత్పత్తి నిలిపి వేశారని గుర్తు చేశారు. ఈ సంస్థ తరచూ షట్‌డౌన్ కారణంగా రాష్ట్రంలో యూరియా సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ఎఫ్ఎస్ ద్వారా రైతులకు యూరియా అందించడంలో ఆర్ఎఫ్‌సీఎల్ కీలకమని ఆ లేఖలో స్పష్టం చేశారు. ప్రస్తుతం షట్‌డౌన్‌ను త్వరగా ముగించి యూరియా ఉత్పత్తిని పునరుద్ధరించాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని ఆయన కోరారు. ఆర్ఎఫ్‌సీఎల్ లోటును ఇతర దేశీయ ప్లాంట్లు, దిగుమతుల ద్వారా భర్తీ చేయాలని కేంద్రానికి ఆయన విన్నవించారు. రైతులకు ఇబ్బంది లేకుండా ముందస్తుగా తగినంత యూరియా నిల్వలు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఆగస్టు 22 నుంచి.. నేటి నుంచి రామగుండంలోని ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్ షట్‌డౌన్ చేసిన సంగతి తెలిసిందే.

## అక్రమ నిర్మాణాలపై ఎవరినీ ఉపేక్షించం: రంగనాథ్

హైదరాబాద్,

గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో ఏడంతస్తుల భవనం ఈరోజు (శనివారం) కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన విషయం తెలియడంతో అక్కడకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేరుకుని ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అంజయ్యనగర్‌లోని అక్రమ నిర్మాణాలన్నీ తొలగిస్తామని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలపై ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఘటనాస్థలి పక్కన భవనాల వారు ఖాళీ చేసి వెళ్లాలని రంగనాథ్ ఆదేశించారు. ప్రమాదంలో ఇప్పటివరకు ఇద్దరు మృతి చెందారని రంగనాథ్ తెలిపారు. బిల్డింగ్ యజమాని ఇంకా అందుబాటులోకి రాలేదని అన్నారు. ఈ బిల్డింగ్ నిర్మాణంపై సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్‌కి కొంతమంది ఫిర్యాదు చేశారని వెల్లడించారు. గతంలో హైడ్రాకు ఈ బిల్డింగ్ నిర్మాణంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. ఏడు అంతస్తులు, ఒక పెంట్ హౌస్ మొత్తం ఎనిమిది అంతస్తులు బిల్డింగ్ నిర్మిస్తున్నారని వివరించారు. నాలాను అతిక్రమించి ఈ బిల్డింగ్ నిర్మాణం జరుగుతోందని రంగనాథ్ అన్నారు. చుట్టుపక్కల ఉన్న భవనాలను పరిశీలించి త్వరలోనే కూల్చివేస్తామని తెలిపారు.

# చేవెళ్ల డిక్లరేషన్ లో12 లక్షలఅభయ హస్తం పథకం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**మూడవ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలో జిల్లా సదస్సును విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరించిన దేవులపల్లి రాజేందర్ మాదిగ**

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 22:**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న రాష్ట్ర అధ్యక్షుడు కేదాస్ మోహన్ ఆదేశాల మేరకు ఈరోజు నంగునూరు మండల కేంద్రంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నర్సింలు ఆధ్వర్యంలో చేవెళ్ల డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్
పాల్గొని కరపత్రం ఆవిష్కరించారు. దేవులపల్లి రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ తెలంగాణ సూటి ప్రశ్నలతోహెచ్చరించారు.సంక్షేమ పథకాలు



పేరుకు మాత్రమే ఉన్నాయి. అమలకు మాత్రం నోచుకోవడం లేదు. వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. చేవెళ్ల డెకరేషన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని సీఎం దళితులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి లేదంటే మరో పోరాటానికి సిద్ధపడతాం. అలాగే పారిశుద్ధ కార్మికులను 4 వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 25000 వేలు ఇవ్వాలి.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు స్వయం ఉపాధి రుణాలు అందించడానికి 15 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని న్యాయమైన కోరికలను సావదనంగా అమలు చేయాలని లేనిపక్షంలో సంక్షేమ పథకాలు సాధించేవరకు విశ్రమించకుండా పోరాటం చేస్తామని హెచ్చరిస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, కట్ట భూమయ్య, దేవులపల్లి సిద్దయ్య, దేవులపల్లి చెంద్రయ్య, దేవులపల్లి కరుణాకర్, దేవులపల్లి యాదగిరి, దమ్మగళ్ళ బాలరాజు, దేవులపల్లి నితిన్, గణేష్, పాకల గణేష్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో మోడీఫైడ్ సైలెన్సర్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహణ.

**చిన్నపిల్లలకు, మహిళలకు, పెద్ద మనుషులకు, హాస్పిటల్ పరిసరాలలో ఇబ్బందులు కలగకుండా చర్యలు.**

**అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను వాహనాలకు బిగించకూడదని ప్రజలకు విజ్ఞప్తి.**

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 22:**

సిద్దిపేట పట్టణంలో వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లను, అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను బిగించి చిన్నపిల్లలకు, మహిళలకు, వృద్ధులకు ఆసుపత్రి పరిసరాలలో ఇబ్బందులు కలిగించే తరుణంలో సిద్దిపేట పోలీసు యంత్రాంగం సిపి రష్మీ పెరుమాళ్ , ఐపీఎస్ ఆదేశాల మేరకు పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పట్టణంలో 240 మోడీఫైడ్ సైలెన్సర్లను గుర్తించి వాటిని వాహనాల నుండి తొలగించి, కేసు నమోదు చేయడమైనది, కంపెనీ నుండి కేటాయించబడిన సైలెన్సర్లను మాత్రమే



బిగించిన అనంతరం వాహనాలను విడిచిపెట్టడం జరిగింది. ఇలా సేకరించిన 240 మోడిఫైడ్ సైలెన్సర్లను శనివారం స్థానిక బిజేఆర్ చౌరస్తా నందు సిపి రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ సమక్షంలో రోడ్డు రోలర్ తో తొక్కించడం జరిగింది.
ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించకూడదని సూచించారు. ఇకనుండి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతుందని, మాడిఫైడ్ సైలెన్సర్లను బిగించిన, పటాకా సౌండ్స్ వచ్చేలా ఏర్పాటు చేసిన సైలెన్సర్లను వారి వాహనాల నుండి తొలగించి వారిపై కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద వారిపై కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు. స్థానిక మెకానిక్ లకు తెలియజేస్తూ ఎవరైనా మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించమని విజ్ఞప్తి చేస్తే బిగించకుండా ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా నిబంధనల అతిక్రమించి పోలీస్ సైరన్ ను అనధికారికంగా వినియోగిస్తున్న వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మాడిఫైడ్ సైలెన్సర్లపై లేదా పోలీస్ సైరన్ ను వినియోగిస్తున్న వారి ఫోటోను తీసి ఆ సమాచారాన్ని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ 8712667410 నెంబర్ కు తెలియజేయాలని అన్నారు.సిద్దిపేట ప్రజలందరూ తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఒక్క సిగ్నల్ జంప్ చేసిన ప్రాణనష్టం కలిగే ఛాన్స్ ఉండచ్చు అని , ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదు.ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని సూచించారు. దగ్గరి ప్రయాణం అని హెల్మెట్ పెట్టుకోకుండా నిర్లక్ష్యం చేయకూడదు. తప్పకుండా హెల్మెట్ ధరించండి అని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట్ ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు, సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీబాబు , సిబ్బంది పాల్గొన్నారు.

## విద్య రంగానికి పేద్దపీట వేస్తున్న కాంగ్రెస్ సర్కార్

**విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు భోజనం అందించాలి**

**చిన్నకోడూరు ప్రభుత్వ పాఠశాల సందర్శించిన ఏ ఎం సి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్**





**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 22:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి సారద్యంలో విద్య రంగానికి పెద్ద పీట వేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనం పల్లీ హన్మంత రావు ఆదేశాల మేరకు శనివారం చిన్నకోడూరులోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను, బీసీ హాస్టల్ సందర్శించారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. బియ్యం, కూరగాయల నాణ్యత ఎలా ఉంటుందని ఆరా తీశారు. ఉపాధ్యాయు లతో మాట్లాడుతూ సమయానికి పాఠశాలకు చేరుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించలన్నారు అంతే కాకుండా క్రీడాలతో విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉంటేనే మానసికంగా దృడంగా ఉంటారన్నారు. చదువు విషయంలో రాజీ పడవద్దని, ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి నిరంతరం శ్రమించాలన్నారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి రేవంత్ సర్కార్ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల పని తీరును తెలుసుకొని వారిని అభినందించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, మార్కెట్ కమిటీ సభ్యులు లక్ష్మి,డీసీసీ ప్రధాన కార్యదర్శి సందబోయిన పర్శరాం యాదవ్, ఒఘ సెల్ మండల అధ్యక్షులు మంద శ్రీకాంత్ నాయకులు పొన్నాల రాజేష్, అంతగిరి చెంద్ర శేఖర్,కొమ్ము ప్రశాంత్, కోరిమి రాజు,సందబోయిన తిరుపతి,గోపు హరి బాబు, గొట్టిపర్తి చంద్,బర్ల స్వామి,రెడ్డి మహేందర్ రెడ్డి, వద్లురి అశోక్, నముండ్ల సంజీవ్, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## పాలమాకుల,ఖానాపూర్ గ్రామంలో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 22:**

నంగునూరు మండలం పాలమాకుల,ఖానాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బల్ల మల్లేశం, ఓజాల్ యాదవ్ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్





బల్ల మల్లేశం, ఓజాల్ యాదవ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపసర్పంచ్ ఘనపురం రమేష్, ఏటీ చంద్రం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందుతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు,తెలు శ్రీశైలం, ఉడుత రమేష్, గణపురం ఎల్లం, మరియు గ్రామ నాయకులు కాయిత కృష్ణమూర్తి, గుండెల్లి శ్రీకాంత్,మాజీ జెడ్పి వైస్ చైర్పర్సన్ రాగుల సారయ్య,మాజీ రైతు సమన్వయ అధ్యక్షుడు ఐలయ్య యాదవ్,వరదోలు వేణు చక్రవర్తి,జి పి వో మమత, పాలమాకుల వార్డ్ సభ్యులు గ్రామపెద్దలు ,లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి: మరికల్‌లో వినతి పత్రం, డిమాండ్లు తక్షణ అమలుకు డిమాండ్:

**నారాయణపేట, ఆగస్టు 22 (అక్షర కలం):**

తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టి ఎం ఆర్ పిఎస్) నేతృత్వంలో మరికల్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు మరియు మండల ఎంపీడీఓ పృథ్వీరాజ్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు సిర్సనోళ్ల బాలరాజ్ ముఖ్యర నేతృత్వంలో నిర్వహించిన ఆందోళనలో కాంగ్రెస్ మేనిఫెస్టోలోని అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని రూ.12 లక్షలు వెంటనే అమలు చేయాలని, ఎస్సీలకు రిజర్వేషన్‌ను 15 శాతం నుంచి 20 శాతం చేయమని, వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు సామాజిక భద్రత పెన్షన్లను తక్షణమే మంజూరు చేయాలని ప్రధానంగా కోరారు. ఉపాధ్యాయుల, విద్యాసంస్థలలో రిజర్వేషన్ అమలు, మాదిగ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి ప్లాట్‌లు కేటాయించి ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నివాసాలు నిర్మించడం, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్ సి రిజర్వేషన్, పారిశ్రామిక కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి హక్కులు కల్పించడం, ఎస్సీలకు కేటాయించిన భూషాలను పూర్తి పట్టు భూములుగా మార్చడం, చెప్పు, డప్పు కళారులకు నెలకు రూ.5,000 పెన్షన్ ఇవ్వాలని కూడా అభ్యర్థించారు. కార్యక్రమంలో పలు మండల, పట్టణ నేతలు పాల్గొన్నారు. టి.ఎంఆర్పిఎస్ వారు ఈ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తీసుకుని అమలు చేయాలని కోరుతూ ఉన్నాయి; తిరిగి స్పందన మీ సమాచారం కోసం ఉంచబడింది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ - రంగారెడ్డి - మేడ్చెల్ మల్కాజిగిరి

## అయిల్ ఫామ్ సాగు తో రైతు లకు మంచి ఆదాయం

**నర్మేట ఫామయిల్ కర్మాగారం ను సందర్శించిన మాజీ మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి లు**





**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 22:**

సిద్దిపేట నియోజకవర్గంలోని నర్మేట అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ అనతి కాలం లోనే 60వెల మెట్రిక్ టన్నుల క్రషింగ్ చేసి అద్భుతమైన విజయం సాధించిందని, రైతు లకు మంచి ఫలితాలు రావడం ఎంతో సంతోషం గా ఉందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు.శనివారం రోజు సిద్దిపేట నియోజకవర్గం నర్మేట గ్రామం లోని అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ను వారు సందర్శించారు. ఫ్యాక్టరీ లో కలియతిరిగారు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కి ఫ్యాక్టరీ నిర్మాణ పనులు, ఫామ్ అయిల్ తయారీ పై హరీష్ రావు గారు వివరించారు.. కాళేశ్వరం జలాలు ఈ ప్రాంతం లో రావడం అయిల్ ఫామ్ సాగు కి నాంది పలికిందని, నేడు అయిల్ ఫామ్ సాగు చేసినా రైతు ల ఆనందం చూస్తే ఎంతో తృప్తి నిచ్చిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.. అదేవిదంగా ఈ ఫ్యాక్టరీ అనతి కాలం లో నె 60మెట్రిక్ టన్నుల క్రషింగ్ కావడం రైతు లకు ఆదాయం రావడం ఎంతో అద్భుతమైన విజయం అని వారు అన్నారు.అయిల్ ఫామ్ సాగు తో రైతు లకు మంచి ఆదాయం వస్తుందని, రైతు లు అయిల్ ఫామ్ సాగు చేయాలాని చెప్పారు.నర్సరీ లో మొక్కలు కూడ అందుబాటులో కి తెచ్చామని చెప్పారు.ఇదే ఫ్యాక్టరీ లో రిఫనరి కూడ ఏర్పాటు చేయనునట్లు చెప్పారు రిఫనరి పనులు వెంటనే ప్రారంబించాలని అయిల్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. క్రషింగ్ వచ్చే రైతు లకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండలం బిఆర్ఎస్ నాయకులు, టిఆర్ఎస్వి నాయకులు, మండల ప్రజా ప్రతినిధులు, ఆయిల్ పెయిడ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలనఅర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యం





**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 22:**

సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుల్లూరు గ్రామంలో ప్రస్తుతం 110 ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని, రెండో విడతలో మరో 55 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కానున్నాయని తెలిపారు. ఇంకా ఇళ్లు లేని అర్హులైన కుటుంబాలు ఎవరైనా ఉంటే, వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అర్హుడి కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుర్రం అంజిరెడ్డి, గారిపల్లి రాములు, గారిపల్లి వెంకట్, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఐరెనీ అంజిరెడ్డి, పుల్లూరు కనకయ్య, కొడాలి మల్లారెడ్డి, మహిపాల్ రెడ్డి, బర్మా రామచంద్రం, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిటుకుల అనిల్ రెడ్డి, చందు, సునీల్, స్వామి, రాజిరెడ్డి, మల్లేష్, యాదగిరి, లచయ్య తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భార్గవపురం విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడిగా వరయోగుల మురళీధర్ స్వామి ఎన్నిక

అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 22: జిల్లాలోని భార్గవపురం (హుస్నాబాద్) విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షునిగా వరయోగుల మురళీధర్ స్వామిని ఎన్నుకున్నట్లు విహెచ్పి జిల్లా సహకార్యదర్శి ఒగ్గోజు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షులుగా గందె చంద్రమౌళి, కొంద్ర రమాదేవి కార్యదర్శిగా రాధారపు మహేందరు సహకార్యదర్శిగా కిషన్ చారి వంశీకృష్ణ, కోశాధికారిగా పరమేశ్వర్ సంఘటన కార్యదర్శిగా అభిలాష్ ఎన్నుకున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
సంపాదకీయం...

# ప్రియాంక బెటర్ ఛాయిస్

**పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తీరును గమనిస్తే..ప్రతిపక్షాలు సభను స్తంభించడం మినహా చేసిందేమీ లేదు. లోపలా, బయటా ప్రియాంక తీరు ఆశాజనకంగా ఉంది. ఆమె సపందర్భోచితంగా మాట్లాడుతున్నారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ గలుగు తున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగలరని భావించవచ్చు. పార్మలెంటులో సమస్యలపై ఆమె అవగాహనతో మాట్లాడుతున్నారు. ఎందుకంటే రాహుల్ కేవలం మోడీ లక్ష్యంగా చేస్తున్న విమర్శలు పెద్దగా ఆకట్టుకోలేక పోతున్నాయి. మోడీని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పపట్టడమే పెద్ద తప్పు. లోక్‌సభలో అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. గత సమావేవాల్లో వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్ప పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించండ లేదు.**

డీ లిమిటేషన్‌పై మళ్లీ పార్లమెంట్ పెడితే ప్రియాంకను ముందు పటెట్టం మంచిది. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం చేయగలదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధం ఆకట్టుకుంది. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరగాలి. సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజలల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను



ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది విపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు. డీ లిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లులో ఆమెను ముందు నిలబెడితే మంచిది.

# పీఎం శ్రీ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా సమగ్ర కార్యాచరణ చేపట్టాలి

**-----నెలవారీగా పాఠశాలల ఉత్తమ కార్యక్రమాల ప్రదర్శన :**

**---- పదిలో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం.**

**---- జిల్లా కలెక్టర్ ప్రియాంక.**

**నారాయణపేట, ఆగస్టు, 22, (అక్షర కలం)**

పీఎం శ్రీ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారులను, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు.ప్రతి పాఠశాల ప్రతి నెల తాము చేపట్టిన ఉత్తమ కార్యక్రమాలు, వాటి ద్వారా సాధించిన ఫలితాలు, విద్యార్థుల్లో వచ్చిన మార్పులు, తదుపరి నెలలో చేపట్టనున్న కార్యక్రమాలతో కూడిన ప్రెజెంటేషన్‌ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. నెలవారీ సమీక్ష సమావేశాల్లో ప్రతి పాఠశాల నుంచి ప్రతినిధులు తమ కార్యక్రమాలను ఇతర పాఠశాలలతో పంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లాలోని 19 పీఎం శ్రీ పాఠశాలల హెచ్ ఎం లతో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో బాలికలకు సేఫ్ టచ్--అన్‌సేఫ్ టచ్పై వచ్చే వారంలోనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. అవసరమైతే సంబంధిత రంగంలో నిపుణులను పాఠశాలకు ఆహ్వానించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శనాత్మకంగా అవగాహన కల్పించాలన్నారు.విద్యార్థులను తరగతుల వారీగా సమూహాలుగా విభజించి, వారికి అవసరమైన భద్రతా అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు.విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే పొదుపు అలవాటును పెంపొందించేందుకు పిగ్గీ బ్యాంక్ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. డబ్బు విలువ, పొదుపు, ఆర్థిక నిర్వహణ వంటి అంశాలపై విద్యార్థులకు ప్రాథమిక అవగాహన కల్పించాలని తెలిపారు.తదుపరి సమీక్షలో ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఏం బోధించారు, వారు ఎంతవరకు అర్థం చేసుకున్నారు, వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు వచ్చింది, ఇకపై ఏం చేయబోతున్నారు అనే అంశాలను ప్రెజెంటేషన్‌లో చూపించాలని సూచించారు.

చట్ట విజ్ఞానం, సైబర్ సేఫ్టీపై అవగాహన

అక్టోబర్--నవంబర్ నెలల్లో చట్ట విజ్ఞానం, సైబర్ సేఫ్టీ, స్వీయ రక్షణ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సూచించారు.

స్థానిక పోలీస్ శాఖ, సైబర్ వింగ్ అధికారులతో సమన్వయం చేసుకుని విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ భద్రత, సంబంధిత చట్టాలు, బాలల హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.




అవసరమైన చోట స్థానిక ఎస్ఐలు, సైబర్ నిపుణులను పాఠశాలలకు ఆహ్వానించి ప్రత్యక్ష అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

నిధులను సద్వినియోగం చేయాలి

పీఎం శ్రీ పాఠశాలలకు ప్రభుత్వం విడుదల చేస్తున్న వివిధ గ్రాంట్లను అత్యంత జవాబుదారీతనం, పారదర్శకతతో, విద్యార్థుల ప్రయోజనాలకు అనుగుణంగా సద్వినియోగం చేయాలని సూచించారు. గ్రీనరీ, పాఠశాలల సుందరీకరణ, క్లబ్బుల ఏర్పాటు, విద్యార్థుల కార్యకలాపాలు, లైబ్రరీ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ తదితర కార్యక్రమాలకు అందుబాటులో ఉన్న నిధులను సక్రమంగా వినియోగించాలన్నారు.

నిధులు ఖర్చు చేయడం మాత్రమే కాకుండా, వాటి ద్వారా పాఠశాలలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టారు, విద్యార్థులకు ఎలాంటి ప్రయోజనం కలిగింది, ఎలాంటి ఫలితాలు సాధించారు అనే విషయాలను ప్రతి నెల నివేదికలో పొందుపరచాలని సూచించారు.

10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

పీఎం శ్రీ పాఠశాలలు ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.

విద్యార్థుల సామర్థ్యాన్ని బేస్‌లైన్ సర్వే ఆధారంగా గుర్తించి, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక రిమీడియల్ తరగతులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి స్థాయిని గుర్తించి విద్యార్థి వారీగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విజువల్ లెర్నింగ్, ఎస్ ఎల్ ఎంలు, ప్రయోగాత్మక బోధన వంటి ఆధునిక పద్ధతులను ఉపయోగించి విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధించాలని సూచించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను కూడా గుర్తించి వారి సామర్థ్యాన్ని మరింత పెంచేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు.

ప్రతి కార్యక్రమానికి డాక్యుమెంటేషన్ తప్పనిసరి

పాఠశాలల్లో చేపట్టే ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, హాజరు వివరాలు, రిజిస్టర్లు, ఫిర్యాదు పట్టికలు, సమావేశాల వివరాలు, కార్యక్రమ నివేదికలు వంటి డాక్యుమెంటేషన్‌ను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

ప్రతి నెల పాఠశాల స్థాయి నుంచి మండల/జిల్లా స్థాయికి నివేదికలు సమర్పించేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆయా పాఠశాలల్లో అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు విజయవంతమైతే వాటిని ఇతర పాఠశాలలకు కూడా విస్తరించే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల ప్రతి పాఠశాల తన కార్యక్రమాలను ఒకదానితో ఒకటి పోటీగా కాకుండా ఉత్తమ పద్ధతులను పరస్పరం పంచుకునే విధంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసి పీఎం శ్రీ పాఠశాలలు జిల్లాలో ఆదర్శ పాఠశాలలుగా నిలిచేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. తదుపరి సమావేశానికి కార్యాచరణ నివేదిక తదుపరి సమీక్ష సమావేశంలో ఈ నెలలో చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన ఫలితాలు, ఎదురైన సమస్యలు, పెండింగ్ అంశాలు, తదుపరి నెలలో చేపట్టనున్న కార్యక్రమాలపై స్పష్టమైన ప్రెజెంటేషన్ ఇవ్వాలని సూచించారు. అలాగే అవసరమైన చోట విద్యాశాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల సహకారం తీసుకునేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు.

పీఎం శ్రీ పాఠశాలలు విద్యా ప్రమాణాలతో పాటు విద్యార్థుల భద్రత, నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, ఆర్థిక అవగాహన, సాంకేతిక పరిజ్ఞానం వంటి అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దే ఆదర్శ విద్యాసంస్థలుగా అభివృద్ధి చెందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, ఏ ఎం వో విద్యా సాగర్, గురుకుల పాఠశాలలు/కళాశాలల జిల్లా సమన్వయకర్త నాగ మణిమాల, ఎంఈవో లు, ఆయా పాఠశాలల హెచ్ ఎం లు పాల్గొన్నారు.

## రాజీ మార్గం ద్వారా లోక్ అదాలత్ కేసుల పరిష్కారం :

**-సెప్టెంబర్ 12 జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి :**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు :**

**నారాయణపేట, ఆగస్టు, 22, (అక్షర కలం)**

రాజీమార్గం ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు లోక్ అదాలత్ ఎంతో సమర్థవంతమైన వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కోఆర్డినేషన్ మరియు పోలీస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 12న నిర్వహించనున్న మూడో జాతీయ లోక్ అదాలత్ను విజయవంతం చేసేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని



సూచించారు. కక్షిదారులు లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. జూన్ 20న నిర్వహించిన జాతీయ లోక్‌ఆదాలత్లో రాజీమార్గం ద్వారా మొత్తం 5,300 కేసులను పరిష్కరించి, నారాయణపేట జిల్లా రాష్ట్రవ్యాప్తంగా 18వ ర్యాంకు సాధించిందని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన న్యాయమూర్తులు, పోలీసు అధికారులు మరియు సంబంధిత సిబ్బందిని అభినందించారు. సెప్టెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ కేసులు, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ (ఎన్ఐ) యాక్ట్ కేసులు, ఎగ్జిక్యూషన్ పిటిషన్స్ (ఈపీ) కేసులు, సైబర్ నేరాల కేసులు, నాన్-బెయిలబుల్ వారెంట్ ఖైదీలకు సంబంధించిన కేసుల పరిష్కారానికి (ఎన్టీడబ్ల్యూ) కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కార ప్రక్రియను యథావిధిగా కొనసాగించాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వింద్యనాయక్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి. సాయి మనోజ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్ , డీఈఈ రాములు, డి . శ్రీనివాసులు , ఆర్డీవో ఆఫీస్ సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు విస్తృత తనిఖీలు: - ధన్వాడ ఎస్సై మహేశ్వరి.:

**నారాయణపేట, ఆగస్టు, 22 ( అక్షర కలం)**

ధన్వాడ: మత్తు పదార్థాల నిర్మూలనకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా ఈ రోజు ధన్వాడ మండల కేంద్రంలో ఈగల్



ఫోర్స్ టీం నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఎస్ఐ మహేశ్వరి తెలిపారు.ఈ సందర్భంగా బస్ స్టాండ్ పాన్ షాపులు, కిరణం తదితర ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మత్తు పదార్థాల రవాణా, నిల్వ, విక్రయాలు మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్ఐ తెలిపారు.ప్రజలు ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను వినియోగిస్తున్నా, రవాణా చేస్తున్నా లేదా సరఫరా చేస్తున్నా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ తనిఖీల్లో నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పీసీ పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నేస్తం ఎడ్యుకేషన్ ట్రస్ట్ నారాయణపేట జిల్లా కన్వీనర్ గా షఫీబిన్ అబ్దుల్ నియామకం:

**(నారాయణపేట, ఆగస్టు, 22 అక్షర కలం)**

విద్యార్థి నేస్తం ఎడ్యుకేషన్ ట్రస్ట్ నారాయణపేట జిల్లా కన్వీనర్ గా షఫీ బిన్ అబ్దుల్, నో నియమిస్తూ ఆ సంస్థ ఆర్గనైజర్ కన్వీనర్ డాక్టర్ పి మురళి మనోహర్ ఒక ప్రకటనలో విడుదల చేశారు జిల్లా కన్వీనర్ గా నియమితులైన అబ్దుల్ ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అనేది భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన చారిటబుల్ ట్రస్ట్ అని వీక్షిత్ భారత్ కోసం యువతకు సాధారికత అనే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు వికసిత భారత్ 2047 నిర్మాణంలో భాగంగా మొదలైన యువత నిర్మాణంలో భాగస్వాములై యువతను సాధికారతవైపు నడిపించడమే ఈ సంస్థ ప్రధాన ఉద్దేశం అని ఆయన అన్నారు జిల్లాలో వీనట్



సంస్థ గత బలోపేతంతో పాటు విద్యా ఉపాధి నైపుణ్యాభివృద్ధి నాయకత్వం వికాసం యువత సాధికారత కార్యక్రమాలను ముందుండి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ షఫీ బిన్ అబ్దుల్ తెలియజేశారు.

## ధన్వాడలో గ్రామకంఠం భూములపై సర్వే నిర్వహించిన అధికారులు.....

**35 గుంటల భూమికి హద్దులు గుర్తింపు...**

**గ్రామకంఠం హద్దులను పరిశీలించిన మండల ఆర్ ఐ నిఖిల్....**

**నారాయణపేట, ఆగస్టు, 22 (అక్షర కలం)**

నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామకంఠం సంబంధించిన భూములను శనివారం నాడు నారాయణపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధన్వాడ మండల సర్వే అధికారి రంగయ్య, ధన్వాడ గ్రామ జిపిఓ భాస్కర్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధన్వాడ గ్రామ జిపిఓ భాస్కర్ మాట్లాడుతూ గ్రామకంఠం కు సంబంధించిన భూములను సర్వే చేసి పూర్తిస్థాయి నివేదికను జిల్లా కలెక్టర్ కి



అందజేయడం జరుగుతుందని జిపిఓ భాస్కర్ వివరించారు. గ్రామ కంఠం భూములను ధన్వాడ మండల ఆర్ఐ నిఖిల్ , జిపిఓ సర్వే అధికారులతో పాటు మోకాకు వెళ్లి పద్దులను పరిశీలించడం జరిగింది. ఈ సర్వే కార్యక్రమంలో ధన్వాడ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్, ధన్వాడ గ్రామ సర్పంచ్ పూజారి నర్సింహులు, బిఎస్పి రాజు, ధన్వాడ గ్రామ సర్పంచ్ భర్త పి. రామచంద్రయ్య, కురుమయ్య, వార్డ్ మెంబర్ సభ్యులు దేగ బాలకృష్ణ,ధన్వాడ గ్రామ అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# సచిన్‌తో పోల్చితే కోహ్లీనే అత్యుత్తమ ఆటగాడు

## సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్

భారత క్రికెట్ దిగ్గజాలైన సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీలో ఎవరు అత్యుత్తమం అనే చర్చ తరుచూ జరుగుతూనే ఉంటుంది. భారత క్రికెట్ ఐకాన్స్ అయిన ఈ ఇద్దరి మధ్య పోలిక అనవసరమని చాలా మంది మాజీ క్రికెటర్లు సమాధానం చెప్పేందుకు తప్పించుకున్నారు. ఇద్దరి క్రికెటర్ల తరాలు భిన్నమైనవని, ఇద్దర్ని పోల్చడం సరికాదని అభిప్రాయపడ్డారు. కానీ తాజాగా సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్‌ను ఇదే ప్రశ్న అడగ్గా.. నిర్మోహమాటంగా సమాధానం చెప్పాడు. సచిన్‌తో పోల్చితే విరాట్ కోహ్లీనే అత్యుత్తమ ఆటగాడని అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా టెస్ట్‌ల్లో విదేశీ గడ్డపై విరాట్ కోహ్లీ రాణించినట్లుగా సచిన్ ఆడలేకపోయాడని తెలిపాడు. విరాట్ కోహ్లీ విదేశీ గడ్డపై భారత బ్యాటింగ్ స్థాయిని పెంచారని, తన సమకాలీన ఆటగాళ్లు కూడా అక్కడి పరిస్థితుల్లో మెరుగ్గా రాణించేలా ప్రేరేపించారని ఏబీడీ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా పేర్కొన్నాడు. 'విదేశాల్లో సచిన్ టెండూల్కర్ ఒక ప్రమాణాన్ని నెలకొల్పాడు. కానీ కోహ్లీ ఆ ప్రదర్శనలను మరో స్థాయికి తీసుకెళ్లాడు. టెస్ట్ క్రికెట్‌లో 15,921 పరుగులు, 51 సెంచరీలతో సచిన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. 176 ఇన్నింగ్స్‌ల్లో విదేశీ గడ్డపై 51 సగటుతో పరుగులు చేశాడు. మరోవైపు విరాట్ కోహ్లీ 123 టెస్ట్‌ల్లో 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. విదేశాల్లో కోహ్లీ సగటు 68 మ్యాచ్‌ల్లో 41గా ఉంది. భారత్ కోసం సచిన్ కొత్త ఒరవడిని ప్రారంభించినా.. విరాట్ కోహ్లీ అంతటి స్థాయి అప్పట్లో సచిన్‌కు లేదు. విదేశాల్లో బౌన్సీ, సీమింగ్ పిచ్‌లపై కూడా రాణించవచ్చని నిరూపించిన మొదటి వ్యక్తి సచిన్'అని ఏబీ డివిలియర్స్ చెప్పుకొచ్చాడు. విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్ అడుగుజాడల్లో దేవదత్ పడిక్కల్, కేఎల్ రాహుల్ కొనసాగుతున్నారని డివిలియర్స్ పేర్కొన్నాడు. 'కేఎల్ రాహుల్‌కు మంచి టెక్నిక్ ఉంది. అతను భారత జట్టుకు ఒక పెద్ద ఆస్తి. కానీ విదేశాల్లో అతని సగటు కేవలం 34 మాత్రమే. ఈ విషయంలో అతను ఇంకా మెరుగవ్వాలి. క్రీజులో సెట్ అయిన తర్వాత భారీ స్కోర్లు చేయాలి. కేవలం సెంచరీలే కాకుండా డబుల్ సెంచరీలు చేయాలి. ఎందుకంటే కొత్త బంతికి ఔటవ్వడం ఎప్పుడైనా జరగవచ్చు. కాబట్టి మెరుగైన ఆరంభాన్ని భారీ స్కోర్లుగా మల్చాలి'అని డివిలియర్స్ సూచించాడు.





# శ్రీలంకతో రెండో టెస్ట్ కు కుల్దీప్‌పై వేటు!!

శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా ఆఖరి పోరుకు సన్నదమవుతోంది. ఆదివారం నుంచి కొలంబో వేదికగా జరిగే రెండో టెస్ట్‌లో ఆతిథ్య శ్రీలంకతో అమీతుమీ తేల్చుకోనుంది. తొలి టెస్ట్ తరహాలోనే కొలంబోలోనూ ఆధిపత్యం చెలాయించి 2–0తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలనే లక్ష్యంతో భారత్ ఉంది. తద్వారా డబ్ల్యూటీసీ 2027 ఫైనల్ బెర్త్ అవకాశాలను మెరుగుపర్చుకోవాలనుకుంటుంది.తొలి టెస్ట్‌లో భారత్ మూడు విభాగాల్లో సత్తా చాటింది. అయితే కుల్దీప్ యాదవ్ వైఫల్యం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో (1/65) ఒకే ఒక్క వికెట్ తీసిన కుల్దీప్ యాదవ్.. రెండో ఇన్నింగ్స్‌లో (0/37) ఒక్క వికెట్ పడగొట్టలేకపోయాడు. మరోవైపు మానవ్ సుతర్ 10 వికెట్లతో సత్తా చాటగా.. జడేజా నాలుగు వికెట్లు పడగొట్టాడు. దాంతో కుల్దీప్ యాదవ్‌పై విమర్శలు వస్తున్నాయి.అయితే కుల్దీప్ యాదవ్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేదని మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అనగా.. అతి తక్కువ ఓవర్లు బౌలింగ్ చేసి ఎక్కువ పరుగులిచ్చాడని ఆకాశ్ చోప్రా తెలిపాడు. ఈ క్రమంలోనే రెండో టెస్ట్ నుంచి కుల్దీప్ యాదవ్‌ను తప్పించి అతని స్థానంలో డొమెస్టిక్ వెటరన్ స్పిన్నర్ సరాన్ష్ జైన్‌ను ఆడిస్తారనే చర్చ జరుగుతోంది. అదే జరిగితే 33 ఏళ్ల వయసులో అరంగేట్రం చేసిన భారత క్రికెటర్‌గా సరాన్ష్ జైన్ నిలవనున్నాడు.మరోవైపు భారత్ మూడో స్పిన్నర్‌తో ఆడాలనుకుంటే కుల్దీప్ యాదవ్‌ను కొనసాగించాలని అశ్విన్ సూచించాడు. ఆకాశ్ చోప్రా మాత్రం కుల్దీప్ యాదవ్ స్థానంలో సరాన్ష్ జైన్‌ను ఆడించవచ్చని అంచనా వేసాడు. మరి టీమ్‌మేనేజ్‌మెంట్ ఏం నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. తొలి టెస్ట్‌లో ధ్రువ్ జురెల్ గాయపడ్డాడు. మూడో రోజు ఆటలో ఫీల్డింగ్ చేస్తుండగా.. అతని ఎడమ చీలమండకు గాయమైంది. దాంతో అతను మైదానం వీడగా.. సర్ఫరాజ్ ఖాన్ సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌గా మ్యాచ్‌లో కొనసాగాడు. ప్రస్తుతం అతని గాయాన్ని బీసీసీఐ మెడికల్ టీమ్ పర్యవేక్షిస్తుందని తెలుస్తోంది. గాయం తీవ్రత ఎక్కువగా ఉంటే రెండో టెస్ట్‌కు ధ్రువ్ జురెల్ దూరం కానున్నాడు. అతని స్థానంలో సర్ఫరాజ్ ఖాన్ బరిలోకి దిగుతాడు. తొలి టెస్ట్‌లో జురెల్ హాఫ్ సెంచరీతో రాణించాడు. మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. ఓపెనర్లుగా కేఎల్ రాహుల్, జైస్వాల్ ఆడనుండగా.. దేవదత్ పడిక్కల్ ఫస్ట్ డౌన్‌లో బరిలోకి దిగనున్నాడు. శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా మిడిలార్డర్‌లో ఆడనున్నారు. తొలి టెస్ట్‌లో విఫలమైన జైస్వాల్, శుభ్‌మన్ గిల్ సత్తా చాటాల్సిన అవసరం ఉంది. మానవ్ సుతార్ స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా ఆడనుండగా.. సిరాజ్, ప్రసిధ్ కృష్ణ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా
CINEMA





# తల్లిదండ్రుల మధ్య సేదదీరిన విజయ్ దేవరకొండ

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ తన కుటుంబంతో గడిపిన మధురమైన క్షణాలకు సంబంధించిన ఒక క్యూట్ ఫోటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ పిక్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. భారీ వర్షాల కారణంగా విజయ్ తాజా సినిమా షూటింగ్ అనూహ్యంగా రద్దు కాగా, ఆ సమయాన్ని ఆయన పూర్తిగా తన కుటుంబంతో కలిసి విశ్రాంతిగా గడపాలని నిర్ణయించుకున్నారు. చిన్నతనంలో తాను ఎంతో ఇష్టపడే ప్రదేశంలో, తన తల్లిదండ్రుల మధ్య హాయిగా నిద్రపోతున్న ఒక అరుదైన ఫోటోను ఆయన తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఈ పిక్‌కు విజయ్ క్యాప్షన్ ఇస్తూ, వర్షం కారణంగా షూటింగ్ రద్దయిందని, చిన్ననాటి ఇష్టమైన ప్రదేశంలో మధ్యాహ్నం పూట ఇలా ప్రశాంతంగా నిద్రపోవడం వల్ల తన ఎనర్జీ రీఛార్జ్ అయిందని తెలిపారు.

# మమితా బైజు ..మరో మూవీతో సిద్ధం

,

ఇప్పుడెందుకు చంద్రముఖిలో జ్యోతికలా బిహేవ్ చేస్తున్నావు' అంటూ 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంతో ఇటీవలే తెరపై సందడి చేసి కుర్రకారుని ఆకట్టుకుంది అందాల తార మమితా బైజు. ఇప్పుడీ జోష్‌లోనే మరో ప్రేమకథతో ప్రేక్షకుల్ని అలరించడానికి రెడీగా ఉంది. ఆమె, నివిన్ పౌలీ జంటగా నటించిన చిత్రం 'బెత్లెహెం కుడుంబ యూనిట్'. 'ప్రేమలు' ఫేమ్ గిరీశ్ ఏడీ తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు సినీప్రియుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇందులో భాగంగానే తాజాగా మరో పోస్టర్‌ను ఇన్‌స్టా వేదికగా పంచుకుంది మమిత. అందులో ఆమె కూర్చొని చిరునవ్వులు చిందిస్తూ ఆకట్టుకుంటుంది. ఫహాద్ ఫాజిల్, దిలీష్ పోతాన్ నిర్మించిన ఈ రొమాంటిక్ ప్రేమకథా చిత్రం ఈ నెల 21న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది.



# రంభ ఊర్వశి మేనక నుంచి మరో పాట విడుదల

'రంభ ఊర్వశి మేనక' అంటూ అల్లరి చేయడానికి సిద్ధమయ్యారు అల్లరి నరేశ్. ఆయన ప్రధానపాత్రలో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇందులోని రెండో పాటను విడుదల చేశారు. 'బ్యాడ్ టైమ్ బ్యాండ్ బాజా' అంటూ సాగే ఈ పాటలో వెళ్లవే పేదరికం.. ఇక్కడే ఇల్లరికం అనే లిరిక్స్ నేపథ్యానికి తగినట్లుగా ఉన్నాయి. చంద్రమోహన్ చింతా దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నరేశ్‌కు జోడీగా సురభి నటించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అబాండాలు వేశారు... సవాల్‌కూ ముఖం చాటేశారు!

-- చండూరులో తీవ్ర చర్చనీయాంశమైన మాజీ ఎమ్మెల్యే గైర్హాజరు

-- మాట నిరూపించుకున్న చైర్మన్ కోడి శ్రీనివాసులు...



**అక్షరకలం, చండూరు**

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిన నిరాధార ఆరోపణలను తిప్పికొడుతూ చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు విసిరిన సవాల్‌కు కట్టుబడి నిలిచారు. పండ్ల బండ్లు, వైన్స్, రియల్ ఎస్టేట్, కాంట్రాక్టర్లు, ఆస్పత్రుల నుండి ఎలాంటి డబ్బులు వసూలు చేయలేదని స్పష్టం చేస్తూ, తన నిజాయితీని నిరూపించుకునేందుకు శనివారం ఉదయం 9:00 గంటలకే చండూరు ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకుని ఉదయం 11:00 గంటల వరకు ఎదురుచూసినప్పటికీ కూసుకుంట్ల ప్రమాణానికి హాజరు కాకపోవడంతో ఆయన ఆరోపణల్లో నిజం లేదని తేలిపోయిందని చైర్మన్ ఎద్దేవా చేశారు. తప్పు చేయలేదు కాబట్టే ధైర్యంగా ఆలయానికి వచ్చానని, తన నిజాయితీని ప్రజలకు తెలియజేసే అవకాశం ఇచ్చినందుకు కూసుకుంట్లకు ధన్యవాదాలు తెలుపుతూ, ఇకనైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఐతరాజు మల్లేష్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన గ్రీన్ గ్రోవ్ స్కూల్ ఎన్నికలు



**చిట్యాల : ఆగస్టు 22 (అక్షర కలం)**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉట్టిపడేలా శనివారం స్కూల్ పీపుల్ లీడర్ ఎన్నికలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఈ ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికలలో విద్యార్థులు తమ ప్రతినిధులను ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. బాలుర విభాగంలో 9వ తరగతికి చెందిన ఏ. సాత్విక్ స్కూల్ పీపుల్ లీడర్‌గా, బాలికల విభాగంలో ఆగు దివ్యభాను ఎన్నికయ్యారు. స్పోర్ట్స్ హెడ్ బాయ్‌గా ఎస్.కె. సోను సోయల్, స్పోర్ట్స్ హెడ్ గర్ల్‌గా ఆర్. వైష్ణవి విజయం సాధించారు. ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన నాయకులతో పాఠశాల నిబంధనల ప్రకారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఎన్నికల ప్రక్రియను విద్యార్థులకు ఆచరణాత్మకంగా తెలియజేయాలనే ఉద్దేశంతో స్కూల్ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే నైపుణ్యం పెరుగుతుందని తెలిపారు అలాగే విద్యార్థులకు సమాజం పట్ల బాధ్యత, నైతిక విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలన లేదు.. కొట్లాటలే ఉన్నాయి

బిఆర్ఎస్వి మునుగోడు నాయకులు నలపరాజు రమేష్

**అక్షర కలం, చౌటుప్పల్**

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా ప్రజలను పూర్తిగా గాలికొదిలేసింది.ప్రభుత్వం అంటే ప్రజలకు అందుబాటులో ఉండి,రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలి.కానీ నేడు కాంగ్రెస్ పార్టీలో పరిస్థితి దారుణంగా ఉంది.ముఖ్యమంత్రి నుండి మంత్రుల వరకు,మంత్రుల నుండి ఎమ్మెల్యేల వరకు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నారు.

ప్రజా సమస్యలు పట్టని రేవంత్ సర్కార్

పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ఏమైంది? వేలాది మంది పేద విద్యార్థుల భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం అంధకారంలోకి నెట్టింది. - రైతులకు రుణమాఫీ ఏది?

- నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఏవి?
- 6 గ్యారెంటీలు ఏమయ్యాయి?- మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ఏమైంది?

వీటిపై ఏ ఒక్క మంత్రికి,ఎమ్మెల్యేకి చిత్తశుద్ధి లేదు.వాళ్ళ దృష్టి అంతా కుర్చీల మీద,కమిషన్ల మీదనే ఉంది.కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటల వల్ల తెలంగాణ రాష్ట్ర పరిపాలన పూర్తిగా స్తంభించిపోయింది.మీ కుమ్ములాటలు ఆపి,ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి.లేకపోతే ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలనను బిఆర్ఎస్వి తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము.రానున్న రోజుల్లో విద్యార్థి,నిరుద్యోగ సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరిస్తున్నాము.



# జర్నలిస్ట్‌పై ఆర్టీసీ డ్రైవర్ దాష్టీకం

-- వ్యాలిడ్ పాస్ ఉన్నా బలవంతంగా టికెట్ జారీ

--- డిఎంకి ఫిర్యాదు చేసిన రిపోర్టర్

**అక్షరకలం దేవరకొండ**



చెల్లుబాటు అయ్యే జర్నలిస్ట్ బస్ పాస్ ఉన్నప్పటికీ ఆర్టీసీ సిబ్బంది దౌర్జన్యంగా ప్రవర్తించి టికెట్ ఛార్జీ వసూలు చేసిన సంఘటన దేవరకొండ డిపో పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... రాజ్ న్యూస్ దేవరకొండ నియోజకవర్గ రిపోర్టర్ సంకోజు మణికంఠ శుక్రవారం మాల్ నుండి దేవరకొండకు ఈ డిలక్స్ బస్సులో ప్రయాణించారు. ఈ క్రమంలో తన వద్ద ఉన్న ప్రభుత్వం జారీ చేసిన "డిస్ట్రిక్ట్ జర్నలిస్ట్ పాస్"ను డ్యూటీలో ఉన్న బస్సు డ్రైవర్/సిబ్బందికి చూపించారు. అయితే, జర్నలిస్ట్ ఉచిత పాస్ నియమాలపై తనకు అవగాహన లేదని, 1/3 వంతు టికెట్ తీసుకోవాల్సిందేనని డ్రైవర్ దౌర్జన్యంగా మాట్లాడారు. జర్నలిస్ట్ ఎంత చెప్పినా వినకుండా బలవంతంగా పాస్ నంబర్ నమోదు చేసి రూ. 50 టికెట్ ఇష్యూ చేశారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం అందించిన గుర్తింపు కార్డును తిరస్కరించడమే కాకుండా, ప్రయాణికుడి పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సదరు ఆర్టీసీ సిబ్బందిపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మణికంఠ దేవరకొండ డిపో మేనేజర్ కి రాతపూర్వక ఫిర్యాదు అందజేశారు. జర్నలిస్టులకు ప్రభుత్వం కల్పించిన ఉచిత ప్రయాణ హక్కును కాలరాసే విధంగా ప్రవర్తించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆర్టీసీ సిబ్బందికి జర్నలిస్ట్ పాస్సుల నిబంధనలపై అవగాహన కల్పించాలని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు డిమాండ్ చేశారు.

# సర్ 2వ విడతపై ఓటర్లు అవగాహన పెంచుకోవాలి

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**అక్షరకలం దేవరకొండ:**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్ ) రెండవ విడత ప్రక్రియపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, అధికారులకు సహకరించాలని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ కోరారు. పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో బూత్ లెవెల్ ఏజెంట్లు (దీూాలు), ప్రజాప్రతినిధులు మరియు నాయకులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్ నేతతో కలిసి ఆయన మాట్లాడారు. ఓటర్లకు ఎలాంటి శ్రమ లేకుండా సేవలు అందించేందుకు దేవరకొండ మున్సిపల్ కమిషనర్‌ను అదనపు



ఏఈఆర్వో గా నియమించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అంతేకాకుండా, నియోజకవర్గ పరిధిలో నూతనంగా 12 పోలింగ్ కేంద్రాలను పెంచడం ద్వారా మొత్తం కేంద్రాల సంఖ్య 338కి చేరిందని స్పష్టం చేశారు. గ్రామాల్లో అందుబాటులో ఉంచిన ప్రతులలో ఓటర్లు తమ పేర్లను సరిచూసుకోవాలని పిలుపునిచ్చారు. నోటీసులు పొందిన వారు సంబంధిత అధికారుల విచారణకు హాజరై తమ వద్ద ఉన్న ధ్రువీకరణ పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించే బాధ్యతను పార్టీల ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన యువత కొత్త ఓటరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, బి ఎల్ ఏ లు మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని అందించి తుంగతుర్తి ప్రాంత రైతులను ఆదుకోవాలి... కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు

**తుంగతుర్తి ఆగస్టు 22 ( అక్షర కలం)**

ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని విడుదల చేసి తుంగతుర్తి ప్రాంత రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ



సభ్యుడు కొలిశెట్టి యాదగిరి రావు డిమాండ్ చేశారు శనివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయము నందు అపార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ... వర్షాభావ ప్రభావం వలన తుంగతుర్తి ప్రాంతంలో రైతులు వేసుకున్న వరి పంట ఆదిలోనే ఎండిపోతుందని పెట్టుబడి పెట్టి కళ్ళముందే రైతుల పంట ఎండిపోవడం చేత నిరాశ చెందుతున్నారని ఎస్సారెస్పీ గోదావరి జలాలచే నిండి ఉన్నందున ఆ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఇప్పటికే రైతులు యూరియా దొరకక విపరీతమైనటువంటి ఎరువుల రేట్లు పెంచడం వలన పంటను సాగు చేసి నిరాశతో ఉన్నారని కనీసం పెట్టుబడుల కోసం అయినా పంటలు తీయాలని రైతులు ఎదురుచూస్తున్నారని, అందుకే ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని వదిలి భూగర్భ జలాలు అడుగంటిన కారణంగా చెరువులను నింపడం చేత కొంత బావులలో గాని బోర్లలో గాని నీరు ఎక్కువై పంటలకు అందించే ప్రయత్నం జరుగుతుందని ఇక్కడున్న అధికారులు కానీ పాలకులు గానీ నిర్లక్ష్యం వీడి రైతుల వైపు ఆలోచించి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం ప్రజా సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని నూతనంగా అర్హత కలిగిన వారికి పింఛన్లు ఇవ్వాలని రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను నిరుపేదలకు రాజకీయాలకు అతీతంగా ఇవ్వాలని కోరారు. తుంగతుర్తి మండల కేంద్రంలో మరియు వివిధ గ్రామాలలో లింక్ అయిన రోడ్లు అధ్వానంగా మారి ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నందున వెంటనే వాటి రిపేర్ చేయించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాసు, పులుసు సత్యం, మండల కార్యదర్శిలు దేవరకొండ యాదగిరి, జి ఉప్పలయ్య పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో పోలీసుల కార్డన్ సెర్చ్

74 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు సీజ్

నిబంధనలు పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేస్తాం: సీఐ నాగేశ్వరరావు

**తుంగతుర్తి, ఆగస్టు 22 (అక్షర కలం):**

తుంగతుర్తి మండల కేంద్రంలో పోలీసులు విస్తృతంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు



ఆధ్వర్యంలో తూర్పు బజార్, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీల్లో శనివారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 74 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా, ఫిట్‌నెస్ ధ్రువపత్రాలు, హెల్మెట్ కలిగి ఉండాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన ఒరిజినల్ పత్రాలను పోలీస్ స్టేషన్‌లో చూపించి, సీజ్ చేసిన వాహనాలను తిరిగి తీసుకెళ్లవచ్చని తెలిపారు. సరైన పత్రాలు లేని వాహనాలపై నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. యువత డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వైపు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలు ఎల్లవేళలా పోలీసులతో మమేకమై సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు క్రాంతికుమార్‌తో పాటు సుమారు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 97 పై ప్రొఫెసర్

## కోదండరాం కు వినతిపత్రం సమర్పించిన నవ తెలంగాణ విద్యార్థి పరిషత్:

**హైదరాబాద్ కరస్పాండెంట్ : ( అక్షర కలం, ఆగస్టు 22,)**

జీవో నెంబర్ 97 ద్వారా పాలిటెక్నిక్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వంతో చర్చలు జరపాలని నవ తెలంగాణ విద్యార్థి పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు సర్దార్ వినోద్ కుమార్ శనివారం నాడు తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ కోదండరాం గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం స్పందిస్తూ జీవో నెంబర్ 97 ద్వారా పాలిటెక్నిక్ విద్యార్థులకు వచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ విద్యార్థి పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు మీడియాతో మాట్లాడుతూ, పాలిటెక్నిక్ విద్యార్థుల విద్యా అవకాశాలను,, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుర్ణకంటి రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో అందని ద్రాక్షలా మారిన వైద్యం

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన.. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లిన అందని వైద్యం

ప్రాణాలకు వెలకడుతున్న ఆసుపత్రి యజమాన్యాలు

వైద్యుల నిర్లక్ష్యంతో మూడు నెలల చిన్నారి మృతి:

వైద్యుల నిర్లక్ష్యంతోనే మూడు నెలల చిన్నారి మృతి చెందిన కుటుంబ సభ్యులు ఆరోపించారు.బాధితులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గద్వాల మండలం చేనుగొనిపల్లి గ్రామానికి చెందిన హరీష్, శ్రావణి దంపతుల మూడు నెలల చిన్నారికి గురువారంరోజు వాంతులు రాగ గద్వాల లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్లు చిన్నారికి వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం ఇంటికి తీసుకెళ్లారు. శుక్రవారం మళ్లీ వాంతులు చేయడంతో అదే ఆసుపత్రికి తీసుకెళ్లారు. వాంతులతో పాటు ఆయసం రావడంతో డాక్టర్లు గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడి తీసుకెళ్లగా పాప మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. అయితే, గద్వాలలోని సౌమ్యా ప్రైవేటు ఆసుపత్రిలో డాక్టర్లు నిర్లక్ష్యం గా వ్యవహరించడంతోనే చిన్నారి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. పాప మృతికి కారణమైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ మృతదేహంతో హాస్పిటల్ ఎదుట ఆందోళన చేశారు. ఆసుపత్రి యాజమాన్యం తీరుపై మండిపడుతూ, భాదిత కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు, బంధువులు డిమాండ్ చేశారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# స్వయంకృతాపరాధమా? ప్రభుత్వ నిర్లక్ష్యమా?

**-- 24 నుండి ఆటోల 'నిరవధిక' పోరు.!**

**-- ఐదు ప్రధాన డిమాండ్లతో ఆటో, యాప్ ఆధారిత డ్రైవర్ల సమరభేరి**

**--ఆర్టీసీకి ఈవీ ఆటోలు, బైక్ టాక్సీలపై మండిపాటు**

**-- సీపీఎం సంపూర్ణ మద్దతు**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

రాష్ట్రంలో లక్షలాది మంది ఆటో డ్రైవర్ల ఉపాధి ప్రశ్నార్థకంగా మారిన వేళ.. తమ ఉనికిని, జీవనోపాధిని కాపాడుకునేందుకు ఆటో కార్మికులు ఆర్‌పార్ పోరాటానికి సిద్ధమయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఆటో అండ్ యాప్ ఆధారిత సంఘాల జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 24 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె ప్రారంభం కానుంది. ఈ పోరాటానికి సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం సుందరయ్య భవన్‌లో ఆటో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు, సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యను కలిసి సమ్మె వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

-- కుదిపేస్తున్న 5 ప్రధాన ముఖ్యాంశాలు..

1. ఆర్టీసీకి ఈవీ ఆటోల అప్పగింతపై నిరసన.

ప్రజా రవాణా సంస్థ అయిన ఆర్టీసీకి ఎలక్ట్రిక్ (ఈవీ) ఆటోలను అప్పగించాలని ప్రభుత్వం భావిస్తుండటంపై ఆటో డ్రైవర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల క్షేత్రస్థాయిలో ఉన్న స్వయం ఉపాధి ఆటో డ్రైవర్ల పొట్టకొట్టడమే అవుతుందని, ఈ ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని జేఏసీ స్పష్టం చేసింది.

**2. ప్రైవేట్ యాప్‌ల 'దోపిడీ'.. ప్రభుత్వమే సొంత యాప్ తేవాలి..**

ఓలా, ఊబర్, ర్యాపిడో వంటి బహుళజాతి కంపెనీలు భారీ కమీషన్లతో ఆటో డ్రైవర్ల శ్రమను దోచుకుంటున్నాయని కార్మిక సంఘాలు ఆరోపించాయి. ప్రైవేట్ కంపెనీల మోసాలకు అడ్డుకట్ట వేస్తూ, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని




ప్రభుత్వమే స్వయంగా ఒక నూతన అధికారిక యాప్‌ను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశాయి.

**?3. ఏడాదికి రూ.12,000 సాయం..**

అక్రమంగా నడుస్తున్న బైక్ టాక్సీల (టూవీలర్ రవాణా) వల్ల ఆటోలకు గిరాకీ తగ్గి తీవ్ర నష్టం జరుగుతోందని, వాటిపై తక్షణమే నిషేధం విధించాలని కోరారు. అలాగే, నిత్యం పెరుగుతున్న పెట్రోల్, గ్యాస్, నిత్యావసర ధరల దృష్ట్యా ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకునేందుకు ఏటా రూ.12,000 ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

?4. 'సారథి పరివాహన్' కఠిన నిబంధనల సవరణ..

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సారథి పరివాహన్' యాప్ విధానం వల్ల డ్రైవింగ్ లైసెన్సుల నవీకరణ, పొడిగింపుల్లో తీవ్ర జాప్యం, సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని.. పాత పద్ధతిలోనే సులభంగా లైసెన్సులు మంజూరు చేసేలా యాప్‌లో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు.

**5. సంక్షేమ బోర్డు పునరుద్ధరణ..**

ఆటో, రవాణా రంగ కార్మికులకు ప్రమాద భీమా, పింఛను సదుపాయాలు కల్పించేందుకు 'ఆటో కార్మిక సంక్షేమ బోర్డు'ను ఏర్పాటు చేయాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమ్మె పరిస్థితి రాకుండా సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.కాగా సుందరయ్య భవన్ లో జరిగిన ?ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్, బిఆర్టియు ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కలగొని యాదయ్య గౌడ్, ఐఎన్టియుసి ఆటో యూనియన్ నాయకులు తాడేపల్లి దశరథ, భాషాపాక యాదయ్య, చాగంటి రాములు, గుంటూరు సైదులు, హనుమంతు నాయక్, రావుల వీరేశం, దాసరి నర్సింగ్ యాదవ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 22:**



నంగునూరు మండలం నర్మెట గ్రామంలోని శ్రీ గోవింద సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించడంతో పాటు హోమం చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.పురాతన సంప్రదాయాన్ని కొనసాగిస్తాం నూతన ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పురాతన కాలం నుంచి కొనసాగుతున్న ఆలయ సంప్రదాయాలను పరిరక్షిస్తూ దేవాలయాన్ని మరింత అభివృద్ధిచేసి,పునరుద్ధరిస్తామని తెలిపారు. ఆలయ పునరుద్ధరణలో భాగంగా దేవాలయ ప్రాంగణంలో బోరుబావిని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఆలయ అభివృద్ధికి భక్తులు, గ్రామ ప్రజలు సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కుల సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. నూతన ఆలయ కమిటీ: అధ్యక్షుడు రాళ్లబండి రమణచారి, ఉపాధ్యక్షుడు బండోజు మల్లేశం చారి, ప్రధాన కార్యదర్శి బండోజు చంద్రశేఖర్ చారి, కోశాధికారి కాయితోజు నరసింహచారి, సహాయక కార్యదర్శి రాళ్లబండి బ్రహ్మచారి, నూటకోడూరు పాల్గొన్నారు.

## టీటీడీ భూమికి రెవెన్యూ అధికారుల సర్వే

**చిట్యాల : ఆగస్టు 22 (అక్షర కలం)**



నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని భువనగిరి రోడ్డులో ఉన్న టీటీడీ కళ్యాణ మండపం భూమి వ్యవహారంపై రెవెన్యూ అధికారులు శనివారం సర్వే ప్రక్రియను ప్రారంభించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు చర్యలు చేపట్టారు. చిట్యాల పట్టణంలోని 649 సర్వే నంబర్‌లో టీటీడీకి సంబంధించిన ఎకరం 12 గుంటల భూమి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ భూమికి సంబంధించిన హద్దులను పూర్తిస్థాయిలో నిర్ధారించేందుకు శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సర్వే అనంతరం భూమి యొక్క వాస్తవ విస్తీర్ణం, హద్దులను స్పష్టంగా గుర్తించి, వాటిని రికార్డుల్లో నమోదు చేయడంతో పాటు హద్దులను పటిష్టంగా ఏర్పాటు చేయనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. టీటీడీ కళ్యాణ మండపం భూమి పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఈ సర్వేకు ప్రాధాన్యత ఏర్పడింది.

## ఆశా కార్యకర్తల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. ఆశకార్యకర్తలు డిమాండ్

**తుంగతుర్తి ఆగస్టు 22. (అక్షర కలం)**

తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తలు శనివారం ధర్నా చేపట్టారు. అనంతరం డాక్టర్ లింగమూర్తికి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు మేకల జయమ్మ మాట్లాడుతూ...ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచాలని 18 వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏండ్ల అవుతున్న ఇంతవరకు అమలు చేయలేదన్నారు. ఆశా కార్యకర్త మరణిస్తే 50 వేల రూపాయలు ఎక్స్గ్రేషియో ఇస్తామని నేటి వరకు కూడా అమలు చేయలేకపోవడం తో మా ఆశ వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి తక్షణమే ఆశా వర్కర్ల సమస్యలను స్పందించి మా డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఖమ్మం లో ఘనంగా మెగాస్టార్ , పద్మ విభూషణ్ చిరంజీవి జన్మదిన వేడుకలు.

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం : పద్మవిభూషణ్ మెగాస్టార్ 71 వ జన్మదినోత్సవం పురస్కరించుకొని మెగా అభిమానులు ఖమ్మం నగరం లో పలు ప్రాంతాల్లో కేక్ కట్ చేసి జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఇందులో భాగంగా ముస్తఫా నగర్ ఏనుగుల బొమ్మ సెంటర్ లో చిరంజీవి యువత నాయకులు , కాంగ్రెస్ పార్టీ డీసీసీ ఖమ్మం అర్బన్ కార్యదర్శి గంగిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి అభిమానులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు . ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ శీలం శెట్టి వీరభద్రం మాట్లాడుతూ హీరో గా చిరంజీవి సాధించిన విజయాలు , సమాజం కోసం చిరంజీవి చేస్తున్న సేవా కార్యక్రమాల ను ప్రశంసిస్తూ , చిరంజీవి కృషి , పట్టుదలను యువత ఆదర్శంగా తీసుకొని తమ తమ వృత్తి లో విజయం సాధించాలని కోరారు . ఈ కార్యక్రమం లో చిరంజీవి యువత ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుండాల వీరేష్ గౌడ్ , సీనియర్ అభిమానులు గంగిశెట్టి వెంకటేశం , ఎండీ సాదిక్ అలీ , చిరంజీవి యువత జిల్లా నాయకులు కోపురావురి సుమంత్ , రుద్రగాని ఉపేందర్ , కె ఉపేందర్ చౌదరి , సోమా నరేష్ , బండారు రామకృష్ణ , చిలుకూరు ఉపేందర్ , జీవీల్ నరసింహా రావు , చామకూరి వెంకటనారాయణ , కోనేటి నారాయణ , అబ్దుల్ , ప్రభాకర్ తదితర మెగా అభిమానులు పాల్గొన్నారు .




## పాఠశాలకు ప్రింటర్ విరాళం ఇచ్చిన పూర్వ విద్యార్థులు

**అక్షర కలం నాగర్ కర్నూల్ ప్రతినిధి :-**

నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండలంలోని యాదిరెడ్డిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థులు ప్రింటర్ ను విరాళంగా అందించారు.పాఠశాలలో ప్రింటర్ అవసరం ఉందని హెడ్మాస్టర్ తెలపడంతో అదే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు నస్రీన్ (ఎస్ఐ), ఎండి సయ్యద్ పాషా (పిసి ), ఎండి ఖాజా (ఎస్జీటీ) లు స్పందించి శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, గ్రామ సర్పంచ్ సమక్షంలో ప్రింటర్ ను అందజేశారు.అనంతరం పాఠశాల తరఫున వారికి సన్మానం చేశారు.తమ గ్రామ పాఠశాల అభివృద్ధికి సహకరించిన వారికి గ్రామ ప్రజలు అభినందించారు.



## 27న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

**--ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి**



**యాదాద్రి భువనగిరి అక్షరకలం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్, కార్మిక మరియు పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27న జిల్లా కలెక్టరేట్ ముందు జరిపే ఆందోళన కార్యక్రమాల్ని విజయవంతం చేయాలని ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ఉద్యోగ జేఏసీ నాయకుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పదేపదే హామీలు ఇస్తున్నా , ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ముఖ్యంగా ఉద్యోగులకు నగదు రహిత వైద్యం ( ఈ హెచ్ ఎస్) పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే పీ ఆర్ సీ నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని, ఉద్యోగులకు రావలసిన ఆరు (6 ) పెండింగ్ డీ ఏ లను ఒకేసారి ఏక మొత్తంలో విడుదల చేయాలని, నూతన పెన్షన్ విధానం ( సీ పీ ఎస్) ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓ పీ ఎస్) ను వెంటనే అమలుపర్చాలని ఆయన డిమాండ్ చేశారు.ఉద్యోగులకు మరియు పెన్షనర్లకు రావలసిన పెండింగ్ బిల్లులను ఏకకాలంలో ఏక మొత్తంలో విడుదల చేయాలని, 317 జీ వో బాధితులకు న్యాయం చేయాలని, 190 జీవో ను అన్ని శాఖల్లో అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగ జేఏసీ నాయకులు ఎం.డి.ఖదీర్, కె. శ్రీకాంత్, పెండెం శ్రీనివాస్, కె. మోహన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, ఎం. యాదయ్య, ఆర్. శైలజ, కె. ఆనంద్, ఎం.డి. అజీజ్ అలీ ఖాన్, పి. శ్రీకాంత్ రెడ్డి, వి. అశోక్ కుమార్, కె. వినోద్ రెడ్డి, మొయిజున్నిసా బేగం, ఎన్. లక్ష్మీనరసింహ రెడ్డి, మెహతాబ్ సైదులు, గణగాని శశికాంత్ గౌడ్, పి. శ్రీకాంత్, బి. శ్రీనివాస రాజు, బోయ రాములు, జి. లింగయ్య, జి. శ్రీనివాస్, కె. రమేష్, వి. నరేందర్, కె. యశోద, ఎం. కృష్ణ, బి. బాలరాజు తదితర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన న్యాయమూర్తులకు ఘనంగా వీడ్కోలు

**--న్యాయమూర్తుల సేవలను కొనియాడిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్, ఆలేరు, యాదగిరిగుట్ట లలో సేవలందించిన జూనియర్ సివిల్ జడ్జిలు మరియు భువనగిరి అదనపు జూనియర్ సివిల్ జడ్జి పదోన్నతులపై సీనియర్ సివిల్ జడ్జిలుగా బదిలీ అవుతున్నందున సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు శనివారం వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు మాట్లాడుతూ జిల్లాకు పదోన్నతి పొందిన న్యాయమూర్తులు అందించిన సేవలను, కేసుల పరిష్కారంలో వారు చేసిన కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పదోన్నతి పొందిన చౌటుప్పల్, ఆలేరు, యాదగిరిగుట్ట జూనియర్ సివిల్ జడ్జీలు ఆర్. శాలిని, ఆర్. అజయ్ కుమార్, కె. చందడీశ్వరి దేవి, భువనగిరి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్. కె ఆరీఫ్, భువనగిరి అదనపు జిల్లా న్యాయమూర్తి మిలింద్ కాంబ్లీ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత, భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి యం. ఉషశ్రీ, భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జి. స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతోనే సత్వర న్యాయం

**ప్రిన్సిపల్ జిల్లా జడ్జి పి. వసంత్**

**నల్గొండలో నిర్వహించిన జిల్లా స్థాయి కో-ఆర్డినేషన్ సమావేశం**

**కేసుల పరిష్కారంలో సాంకేతికత, శాఖల మధ్య సహకారం పై చర్చ**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

వివిధ కేసులలో సత్వర న్యాయం అందించడంలో న్యాయ, పోలీసు వ్యవస్థల మధ్య సమన్వయం, సహకారం అవసరమని ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్ పి. వసంత్ అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్‌లో కేసుల పరిష్కారంలో న్యాయ, పోలీస్, రెవెన్యూ శాఖల సమన్వయంపై నిర్వహించిన జిల్లా స్థాయి కో-ఆర్డినేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఒక నాణేనికి ఇరువైపులా ఉన్నట్లుగానే వివిధ కేసుల పరిష్కారంలో న్యాయ, పోలీస్ వ్యవస్థలు ఉంటాయని అన్నారు. కేసుల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేసేందుకు న్యాయ, పోలీస్ వ్యవస్థల మధ్య సరైన సమన్వయం అవసరమని , వివిధ కేసుల పరిష్కారంలో ప్రత్యేకించి కష్టతరమైన కేసుల పరిష్కారంలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించడంలో పోలీస్ సహకారం అవసరమన్నారు. వాటిని ఎలా అధిగమించాలో అలాంటి కేసులలో సరైన న్యాయం అందించేందుకు సమన్వయం అవసరమని తెలిపారు. ఇటీవల జరిగిన ప్రిన్సిపల్ రూపా రెడ్డి హత్య కేసును జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ నేతృత్వంలో జిల్లా పోలీసులు సమర్థవంతంగా ఛేదించి నిందితులను త్వరగా పట్టుకోవడాన్ని జిల్లా జడ్జి అభినందించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రిమినల్, అండర్ ట్రయల్, ఎన్ బి డబ్ల్యూ కేసుల సత్వర పరిష్కారంలో పోలీస్, న్యాయ,రెవెన్యూ శాఖల సమన్వయం ఎంతో అవసరమన్నారు. న్యాయవ్యవస్థ ద్వారా ప్రజలకు సత్వర న్యాయం అందించడంలో జిల్లా యంత్రాంగం తరఫున న్యావ్యవస్థకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ వివిధ రకాల కేసుల పరిష్కారంలో సాంకేతికత వినియోగం, అమలు ఎంతో అవసరమని, అంతేకాక వివిధ కేసులలో న్యాయం అందించడంలో న్యాయవ్యవస్థ సహకారం ఎంతో ముఖ్యమని అన్నారు .జిల్లాలో పోలీస్ శాఖ తోపాటు, అన్ని శాఖల సమన్వయంతో కేసుల పరిష్కారానికి పోలీస్ శాఖ తరఫున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యంగా ఈ -సాక్ష్యం, ఖచ్చితమైన ఆధారాల సేకరణ, ఎఫ్ఐఆర్ వినియోగం, ఈ-సమన్లు తదితర విషయాలలో సాంకేతికతను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. అదనపు జడ్జి కె. కవిత మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో ప్రత్యక్షంగా ఎదురయ్యే సమస్యలను చర్చించేందుకు, పరిష్కరించేందుకు సమన్వయ సమావేశం ఎంతో ఉపకరిస్తుందని అన్నారు.



ప్రత్యేకించి నాన్ వెలబుల్ వారెంట్ కేసుల పరిష్కారంలో ఇది అవసరమని, జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎన్ బి డబ్ల్యు కేసులను అత్యంత ప్రాధాన్యత కింద తీసుకోవాల్సిన అవసరం ఉందని, పాత కేసుల పరిష్కారంలో గుర్తింపు, పరిశీలన, అమలు, నివేదిక, సమీక్ష పద్ధతులు బాగా ఉపయోగపడతాయని అన్నారు. వివిధ కేసుల పరిష్కారాన్ని పోలీసులు సీరియస్ గా తీసుకొని సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో పోలీస్, న్యాయ, రెవెన్యూ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# జిల్లాలో 3340 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో.....

**- గత సంవత్సరం ఖరీఫ్ 2025 ఆగస్టు వరకు గాను 20758 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందించడం జరిగింది....**

**- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్....**

**మెదక్,ఆగస్టు 22(అక్షర కలం)**

జిల్లాలో రైతులెవరు ఎరువులు కోసం ఆందోళన అవసరం లేదని కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆప్ సాంకేతిక సమస్యలపై నివృత్తి చేసే దిశగా ముందుకు పోతుందని , రైతులు అవసరమైన మేర మాత్రమే యాప్ ను ఉపయోగించి ఎరువులు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఒక ప్రకటన ద్వారారైతులకు విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లాలో యూరియా యాప్ సాంకేతిక సమస్యలపై కలెక్టర్ స్పందిస్తూ శనివారం కలెక్టరేట్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు జిల్లాలో 3340 మెట్రిక్ టన్నులు ఎరువులు అందుబాటులో ఉన్నవని తెలిపారు. ఖరీఫ్ 2025 ఆగస్టు వరకు గాను 20758 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందించడం జరిగిందన్నారు.ఖరీఫ్ 2026 ఆగస్టు వరకు గాను 19045 ఎం యూరియా రైతులకు సరపారా చేయడం జరిగిందని వివరించారు. ప్రతి రోజు 1000-1500 బ్యాగుల వరకు మండలాలలో అందుబాటులో వుంచడం ఉంచామని చెప్పారు..జిల్లా వ్యవసాయ శాఖతో



పాటు ప్రత్యేకించి కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జిల్లాలో ఎరువుల ఆప్ సమస్యలపై వ్యవసాయ శాఖ కమిషనర్ తో మాట్లాడడం జరిగిందన్నారు. జిల్లాలో 7 ఆగస్టు 2026 రోజున ఎఫ్ ఎస్ ఎస్ (ఫ్రేమ్ వర్క్ ఫోర్ ఫర్టిలైజర్ సేల్ ) ఎరువుల బుకింగ్ ఆప్ ను ప్రారంబించడం జరిగిందన్నారు ఈ ఆప్ ద్వారానే రైతులు అన్నీ ఎరువులను కొనుగోలు చేయడం జరుగుతుందని. కొత్తగా వచ్చిన ఈ ఆప్ లో కొన్ని సాంకేతిక సమస్యలు మొదట ఉత్పన్నమైన వాటిని పరిగణలోకి తీసుకుని సమస్యను నివృత్తి చేయడానికి చేయడం జరిగింది అన్నారు. మొదటిగా జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా ఎరువులను కొనుగోలు చేసే అవకాశం కల్పించినట్లు తెలిపారు. దీని ద్వారా రైతులు వారి మండలాలే కాకుండా వేరే ఇతర మండలా లలో కూడా కొనుగోలు చేసే విధంగా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు వెళుతున్నట్లు వివరించారు. దీని వల్ల రైతులు దూరం అవుతుందని, ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి గత 2 రోజుల నుండి డివిజన్ వారీగా ఎరువులు ఇవ్వడానికి ఆప్ ను అనుగుణంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. జిల్లాలో రైతులు అందుబాటులో వున్న ఎరువులకంటే ఎక్కువగా బుకింగ్ చేయడం వలన ఈ ఆప్ లో సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నట్టు స్పష్టం చేశారు. ఈ సమస్యలను ఎదుర్కొనేందుకు కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ గారికి నివేదికను పంపడం జరిగిందన్నారు. వారు ఒక్కో క్కటిగా సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రైతులు అవసరాలకు మించి ఎక్కువగా ఎరువులను కొనుగోలు చేయడం వలన అవసరమైన రైతులకు ఎరువులు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. రైతులు జిల్లా వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటిస్తూ అవసరాల మేరకు ఎరువులు ఆప్ ద్వారా బుక్ చేసుకోవాలన్నారు. రైతులందరు సమన్వయం పాటించి అందుబాటులో ఉన్న ఎరువులను అప్ ద్వారా పొందాలన్నారు.

## సీపీఆర్ శిక్షణతో ప్రాణాలు కాపాడాలి...

**- అత్యవసర సమయాల్లో సీపీఆర్ ఎంతో కీలకం....**

**- ప్రతి పోలీసు సిబ్బంది సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి....**

**- మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు....**





**మెదక్, ఆగస్టు 22(అక్షర కలం)**

అత్యవసర పరిస్థితుల్లో అందించే సీపీఆర్ శిక్షణను సద్వినియోగం చేసుకుని విలువైన ప్రాణాలను కాపాడాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పోలీసు అధికారుల సిబ్బందికి సూచించారు. పోలీసులు నిత్యం ప్రజలతో మమేకమై విధులు నిర్వహిస్తారని, ప్రమాదాలు, గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో సంఘటనా స్థలానికి ముందుగా చేరుకునే అవకాశం పోలీసులకే ఎక్కువగా ఉంటుందని తెలిపారు.యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో పోలీసు అధికారులు, సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ నిర్వహించారు. అత్యవసర సమయంలో సీపీఆర్‌ను ఎప్పుడు, ఎలా చేయాలనే అంశాలను వైద్య నిపుణులు ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. సీపీఆర్ చేసే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలను డెమో ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గుండెపోటు లేదా ఇతర కారణాలతో వ్యక్తి అకస్మాత్తుగా స్పృహ కోల్పోయి శ్వాస తీసుకోలేని పరిస్థితి ఏర్పడినప్పుడు ఆస్పత్రికి తరలించేలోపు సీపీఆర్ అందించడం ఎంతో కీలకమన్నారు. సకాలంలో సరైన విధంగా సీపీఆర్ అందించడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. సీపీఆర్ ఎప్పుడు, ఎక్కడ అవసరం వస్తుందో చెప్పలేమని అందుకే ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తప్పనిసరిగా సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో ఎక్కడైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే స్పందించి బాధితుడికి అవసరమైన ప్రాథమిక ప్రాణరక్షణ చర్యలు చేపట్టేలా ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలన్నారు. పోలీసులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రజలకు కూడా సీపీఆర్ ప్రాముఖ్యతను తెలియజేయాలని ఎస్పీ కోరారు. ఒక వ్యక్తి ప్రాణాపాయంలో ఉన్నప్పుడు సీపీఆర్ ద్వారా ప్రాణాలను కాపాడగలిగితే అంతకంటే గొప్ప సేవ మరొకటి ఉండదన్నారు. ఈ శిక్షణను కేవలం కార్యక్రమానికే పరిమితం చేయకుండా, అవసరమైన సమయంలో ఆచరణలో పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ టౌన్ సీఐ మహేష్, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, యూత్ ఫర్ సేవా ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు పరేడ్ ప్రతీక.....

**- పోలీసు సిబ్బంది ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి....**

**- గౌరవ వందనం స్వీకరించిన డీఎస్పీ ప్రసన్న కుమార్....**

**మెదక్, ఆగస్టు 22( అక్షర కలం)**

పోలీసు శాఖలో క్రమశిక్షణ, సమన్వయం,సమయపాలనకు పరేడ్ ఎంతో కీలకమని మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన పోలీసు పరేడ్‌కు ఆయన హాజరై గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్‌ను పరిశీలించి సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీసు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండటంతో పాటు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటం అవసరమన్నారు. పరేడ్‌లో పాల్గొనడం ద్వారా సిబ్బందిలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సమన్వయ భావన పెంపొందుతాయని తెలిపారు. విధి నిర్వహణలో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కొనేలా సిబ్బంది ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదగా మెలుగుతూ వారి సమస్యలను తెలుసుకుని చట్టపరంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని



సూచించారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతిరోజూ వ్యాయామం, పరేడ్ వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలనితెలిపారు.అనంతరం పరేడ్‌లో పాల్గొన్న సిబ్బంది కవాతు, డ్రిల్, యూనిఫాం నిర్వహణ, క్రమశిక్షణ తదితర అంశాలను డీఎస్పీ పరిశీలించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మెదక్ టౌన్ సీఐ మహేష్, ఆర్ఐ లు శైలందర్, రామకృష్ణ, ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అంత్యక్రియల వద్ద బంధువులెక్కడ?

## సాంకేతికత పెరిగినా..ఆప్యాయత తగ్గుతోందా?..

**(రిపోర్టర్ ముత్తయ్య) (మెదక్ / అక్షర కలం)**

ఒక మనిషి జీవితంలో జననం నుంచి మరణం వరకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తోడుగా ఉండటమే భారతీయ కుటుంబ వ్యవస్థకు ప్రతీక. ముఖ్యంగా అంత్యక్రియల వంటి విషాద సందర్భాల్లో బంధుమిత్రులు, ఇరుగుపొరుగు వారు కలిసి కుటుంబానికి అండగా నిలవడం మన సంస్కృతిలో భాగంగా కొనసాగింది. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం,బాధను పంచుకోవడం, అంత్యక్రియల నుంచి తదుపరి కార్యక్రమాల వరకు బాధ్యతను పంచుకోవడం ఒక సామాజిక విలువగా భావించేవారు. అయితే మారుతున్న జీవనశైలి, ఉపాధి కోసం వలసలు, చిన్న కుటుంబాల పెరుగుదలతో ఈ పరిస్థితుల్లో మార్పులు కనిపిస్తున్నాయనే చర్చ సమాజంలో సాగుతోంది. ఒకప్పుడు కుటుంబ బంధాలు కేవలం రక్తసంబంధాలతోనే కాకుండా పరస్పర ప్రేమ, ఆప్యాయత, బాధ్యత, అనుబంధాలతో బలపడేవి. ఇంట్లో ఎవరికైనా అనారోగ్యం వచ్చినా, శుభకార్యం జరిగినా, విషాదం సంభవించినా బంధువులు ముందుగా ఇంటి గడప దాటేవారు. కాలం మారడంతో జీవనశైలిలో వచ్చిన మార్పులు కుటుంబ




వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతున్నాయనే అభిప్రాయం సామాజిక వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఉ పాధి, విద్య, ఉద్యోగాల కోసం పెద్దఎత్తున ఇతర నగరాలు, విదేశాలకు వెళ్లడం, అణు కుటుంబాల సంఖ్య పెరగడం, పనిఒత్తిడి అధికమవడం వంటి కారణాలతో కుటుంబ సభ్యులు ఒకే చోట ఉండే పరిస్థితులు తగ్గుతున్నాయి. దీంతో అత్యవసర పరిస్థితుల్లో అందరూ ఒకచోట చేరడం కొన్నిసార్లు సాధ్యం కాకపోతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**- ఇటీవలి సంఘటనలు ఆలోచింపజేస్తున్నాయా...?**

ఇటీవలి కాలంలో దేశంలోని పలు ప్రాంతాల్లో వృద్ధులు ఒంటరిగా నివసిస్తూ మరణించిన తర్వాత రోజులకే విషయం వెలుగులోకి వచ్చిన ఘటనలు, అంత్యక్రియలకు బంధువుల కంటే స్థానికులు లేదా స్వచ్ఛంద సంస్థల సభ్యులే ముందుకు వచ్చిన సంఘటనలు వార్తల్లో కనిపించాయి. అలాగే విదేశాలు, ఇతర నగరాల్లో ఉన్న కుటుంబ సభ్యులు చేరుకునే వరకు మృతదేహాలను మార్చురీల్లో ఉంచాల్సిన పరిస్థితులు కూడా పలుచోట్ల ఎదురయ్యాయి. ఇలాంటి పరిణామాలు మారుతున్న కుటుంబ వ్యవస్థ, వృద్ధుల సంరక్షణ, సామాజిక బాధ్యతలపై మరోసారి చర్చకు దారితీస్తున్నాయని సామాజిక పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

**- ఉమ్మడి కుటుంబ వ్యవస్థ నుంచి అణు కుటుంబాల దిశగా...?**

ఒకప్పుడు మూడు, నాలుగు తరాలు ఒకే ఇంట్లో నివసించడం సాధారణం. పెద్దలు కుటుంబానికి దిక్సూచిగా ఉండేవారు.



వారి అనుభవాలు కుటుంబ నిర్ణయాలకు మార్గనిర్దేశం చేసేవి. పిల్లలు, మనవళ్లు పెద్దలను చూసుకోవడం తమ బాధ్యతగా భావించేవారు. ప్రస్తుతం ఉద్యోగాలు, విద్య,జీవనావకాశాల కోసం కుటుంబ సభ్యులు వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడుతుండటంతో ఉమ్మడి కుటుంబాల స్థానంలో అణు కుటుంబాలు పెరిగాయి. బంధాలు పూర్తిగా తెగిపోలేదు గానీ,ప్రత్యక్ష అనుబంధం తగ్గిందనే అభిప్రాయం వినిపిస్తోంది.

**- సాంకేతికత దగ్గర చేసింది... కానీ మనుషుల మధ్య దూరం తగ్గిందా...?**

స్మార్ట్‌ఫోన్లు, వీడియో కాల్స్, సోషల్ మీడియా ప్రపంచాన్ని అరచేతిలోకి తీసుకొచ్చాయి. విదేశాల్లోఉన్న పిల్లలు తల్లిదండ్రులతో ప్రతిరోజూ మాట్లాడే అవకాశం ఏర్పడింది. అయితే అవసరమైన సమయంలో భౌతికంగా పక్కన ఉండే ఆప్యాయతకు సాంకేతికత పూర్తిగా ప్రత్యామ్నాయం కాలేదని సామాజిక పరిశీలకులు పేర్కొంటున్నారు. కుటుంబ బంధాలు కేవలం ఫోన్ సంభాషణలతో కాకుండా, అవసరమైన సమయంలో ఒకరికొకరు అండగా నిలవడం ద్వారా మరింత బలపడతాయని వారు అభిప్రాయపడుతున్నారు.

**- వృద్ధుల సంక్షేమంపై మరింత దృష్టి అవసరం....?**

వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు అవసరమయ్యేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు. ఆరోగ్య పరిరక్షణ, మానసిక భరోసా, కుటుంబ సభ్యుల ఆత్మీయత కూడా అంతే ముఖ్యమైనవి. కుటుంబ సభ్యులు దూరంగా ఉన్నా వారి ఆరోగ్యం, అవసరాలు, భద్రతపై నిరంతరం శ్రద్ధ చూపడం ప్రతి ఒక్కరి బాధ్యతగా నిపుణులు సూచిస్తున్నారు.

**- సమాజం పాత్ర కూడా కీలకమే....?**

వృద్ధుల సమస్యలను కుటుంబాలకు మాత్రమే పరిమితం చేయకుండా సమాజం కూడా తన బాధ్యతను గుర్తించాల్సిన అవసరం ఉందని పలువురుఅభిప్రాయపడుతున్నారు. పొరుగువారు, స్థానిక స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, సామాజిక సేవా సంస్థలు ఒంటరిగా ఉన్న వృద్ధులకు అవసరమైన సమయంలో అండగా నిలిస్తే వారికి ఎంతో భరోసా లభిస్తుందని చెబుతున్నారు.

**- సంపద కాదు.. చివరికి నిలిచేది అనుబంధాలే....?**

జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా, ఎంత ఆస్తి సంపాదించినా చివరికి మనిషికి అవసర మయ్యేది కుటుంబ సభ్యుల ఆప్యాయత, బంధువుల పరామర్శ, స్నేహితుల అండ. "మాజం చూపే మానవత్వమే. తల్లిదండ్రులను గౌరవించడం, పెద్దలను ఆదుకోవడం, కుటుంబ బంధాలను నిలబెట్టుకోవడం ప్రతి తరానికి నైతిక బాధ్యత.

**- ఆలోచించాల్సిన సమయం ఇదే...?**

నేటి సమాజంలో ఇప్పటికీ తల్లిదండ్రులను ప్రేమగా చూసుకుంటూ వారి బాధ్యతలను నిర్వర్తిస్తున్న అనేక కుటుంబాలు ఉన్నాయి. అదే సమయంలో వెలుగులోకి వస్తున్న కొన్ని సంఘటనలు కుటుంబ బంధాలు, వృద్ధుల సంరక్షణ, సామాజిక బాధ్యతలపై మరోసారి ఆలోచించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా జీవనశైలి మారడం సహజమే. అయితే ఆ మార్పులో మానవీయ విలువలు, కుటుంబ అనుబంధాలు, పెద్దల పట్ల బాధ్యత మనకబారకుండా కాపాడుకోవాల్సిన అవసరం గతంలో కంటే ఇప్పుడు మరింత పెరిగింది. సమాజం బలంగా ఉండాలంటే కుటుంబ వ్యవస్థ బలంగా ఉండాలి. కుటుంబ వ్యవస్థ బలంగా ఉండాలంటే ప్రేమ, పరస్పర గౌరవం, బాధ్యత, మానవత్వం నిలిచి ఉండాలి. అదే భవిష్యత్ తరాలకు మనం అందించాల్సిన గొప్ప వారసత్వం.

## రాజ్ బహదూర్ వెంకట్రామ రెడ్డి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేయాలి

**మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు**

**అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 22:**

రాజ్ బహదూర్ వెంకట్రామ రెడ్డి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేయాలని మాజీ మంత్రి,బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు.సిద్దిపేట రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రాజ బహదూర్ కొత్వాల్ వెంకట్రామ రెడ్డి 157వ జయంతివేడుకలునిర్వహించి,ఆయన విగ్రహాన్ని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డితో కలిసిఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం ఒక్కరం ఎదగడం కాదు మనతో పాటు మరో పది మందిని పైకి తీసుకురావడమే నిజమైన గొప్పతనం అన్నారు.ఫంక్షన్ హాల్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద విద్యార్థుల ఉన్నత చదువులకు వినియోగించాలని సూచించారు.నిధుల్లో సగం రెడ్డి సామాజిక వర్గంలోని పేదలకు, మరో సగం ఇతర వర్గాల నిరుపేద విద్యార్థులకు కేటాయించాలనికోరారు.సంఘాలు పదవులు, విజిటింగ్ కార్డుల కోసం కాకుండా పేదలకు అండగా నిలిచేందుకు పనిచేయాలని హరీశ్ రావు సూచించారు.





Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955

# పంటలకు తెగుళ్లు సోకకుండా తగు జాగ్రత్తలు అవసరం.



గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

వ్యవసాయ శాఖ అధికారులు, నిపుణుల సలహాలను పాటించి రైతులు తమ పంటలకు తెగుళ్లు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం జిల్లా సమన్వయకర్త డా.ఆర్చన అన్నారు. శనివారం వడ్డేపల్లి, రాజోలి మండలాల్లోని వివిధ గ్రామాల పరిధిలో ఉన్న రైతుల పంటలపై శాస్త్రవేత్తలు నిర్ధారణాత్మక క్షేత్ర సందర్శన చేపట్టారు. మొక్కజొన్న, వరి, సాధారణ పత్తి, హెచ్‌డీపీఎస్ పత్తి, మిరప, కంది, చెరకు, తదితర పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెల రోజుల వయస్సు గల పత్తి పంటలో తగినంత తేమ, పోషక యాజమాన్యం పాటించాలని, కలుపు నివారణ చేపట్టాలని సూచించారు. 15 రోజుల నాట్ల దశలో ఉన్న మిరపలో తగినంత తేమ ఉండేలా చూసుకోవడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా మంచి నీటి పారుదల కల్పించాలని సూచించారు. ఎదుగుదల దశలో ఉన్న కంది పంటను కలుపు లేకుండా ఉంచాలని, సరైన నీటి పారుదల కల్పించాలని సూచించారు. పక్వత ప్రారంభ దశలో ఉన్న చెరకు పంటలో తగినంత తేమను కొనసాగిస్తూ నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. ఎర్రకుళ్లు సోకిన మొక్కలను తొలగించి నాశనం చేయాలని సూచించారు. ఈ పర్యటనలో శాస్త్రవేత్తలు శ్రీరామ్, మమత, ఆయా గ్రామాల ఏఈవోలు, తదితరులున్నారు.

# సాయుధ చైతన్య విద్యార్థుల ప్రతిభ ప్రశంసనీయం.

## బెటాలియన్ అభివృద్ధికి కృషి.

## టీజీఎస్పీ బెటాలియన్ ల అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్.



గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాయుధ చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ ప్రశంసనీయమని, పదో బెటాలియన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు టీజీఎస్పీ బెటాలియన్ ల అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్ తెలిపారు. శనివారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ పోలీస్ బెటాలియన్ సాయుధ చైతన్య పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులతోపాటు అతిథి గృహ భవన ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా టీజీఎస్పీ బెటాలియన్ ల అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్ తో పాటు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు హాజరయ్యారు. ముందుగా అతిథులకు పోలీసుల గౌరవ వందనం అనంతరం పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన సరస్వతీదేవి విగ్రహాన్ని అతిథులు ఆవిష్కరించి పూజలు నిర్వహించారు. అనంతరం నూతన తరగతి గదులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్ మాట్లాడుతూ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం అన్ని వసతులతో, తక్కువ సమయంలోనే నిర్మించడం అభినందనీయమన్నారు. బెటాలియన్ లోని అధికారులు, సిబ్బంది అంకితభావం, కృషితోనే పాఠశాల అభివృద్ధి జరుగుతోందని, భవిష్యత్తులో కూడా ఇదే పని తీరు కనబరచాలని సూచించారు. పాఠశాల విద్యార్థులు డిజిటల్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్రస్థాయి టాపర్స్ గా నిలిచేందుకు అత్యుత్తమ బోధన చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా బెటాలియన్ పాఠశాలను అభివృద్ధి చేయడం, 20 ఏళ్లుగా పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణులు కావడం గర్వకారణం అన్నారు. ప్రస్తుతం ఇక్కడ వెయ్యికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసించడంతోనే ఈ పాఠశాల ప్రత్యేకత అర్థమవుతుందన్నారు. తక్కువ సమయంలోనే అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తిచేసిన సిబ్బందిని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా పాఠశాల మరింత అభివృద్ధి చెంది అత్యుత్తమ ఫలితాలు రావాలని ఆకాంక్షించారు. బెటాలియన్ లో అవసరమైన రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ బెటాలియన్ అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తామని, ఇక్కడి సిబ్బంది శాంతి భద్రతలను కాపాడడంలో తమ వంతుగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది కూడా అత్యవసర సమయంలో తమ సేవలందిస్తూ ప్రజల ఆధారాభిమానాలు చూరగున్నారన్నారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ చూపిన పలువురు సిబ్బందికి అతిథులు ప్రశంసా పత్రాలు అందజేశారు. అంతకుముందు పాఠశాల అభివృద్ధిపై ప్రదర్శించిన పిపిటిని అతిథులు విద్యార్థులతో కలిసి తిలకించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ జయరాజ్, అదనపు కమాండెంట్ లు పార్థసారధి రెడ్డి, వెంకటరమణ, పాణి, డిఇఓ విజయలక్ష్మి, ఎంఈఓ అమీర్ పాష, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల్లోనే వేలిముద్రలు.. బియ్యానికి బదులు నగదు చెల్లిస్తున్నారనే ఆరోపణలు

గద్వాల్ టౌన్ అక్షర కలం:

జోగులాంబ గద్వాల ప్రజా పంపిణీ వ్యవస్థలోని సన్నబియ్యాన్ని అక్రమంగా సేకరించి రైస్ మిల్లులకు తరలిస్తూ భారీ దందా సాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లబ్ధిదారుల నుంచి రేషన్ దుకాణాలు, అక్కడి నుంచి మధ్యవర్తులు, వ్యాపారులు, చివరకు రైస్ మిల్లుల వరకు పకడ్బందీగా ఓ చైన్‌ను ఏర్పాటు చేసుకుని ఈ అక్రమ వ్యాపారం సాగిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామాలు, పట్టణాల్లో బహిరంగంగానే బియ్యం కొనుగోళ్లు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికార యంత్రాంగం స్పందించడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గద్వాల్ జిల్లాలో కొందరు మధ్యవర్తులు బైక్‌లు, ఆటోలపై గ్రామాల్లో తిరుగుతూ రేషన్ కార్డుదారుల నుంచి సన్నబియ్యాన్ని సేకరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కిలోకు రూ. 15 వరకు చెల్లించి బియ్యం కొనుగోలు చేస్తున్న వీరు, అదే బియ్యాన్ని రైస్ మిల్లర్లు, వ్యాపారులకు కిలోకు సుమారు రూ. 28 చొప్పున విక్రయిస్తున్నట్లు సమాచారం. కొందరు మిల్లర్లు ఏకంగా కిలోకు రూ. 30 వరకు చెల్లించి లబ్ధిదారుల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

### రేషన్ షాపుల్లోనే నగదు చెల్లింపులా?

ఈ అక్రమ దందాలో కొందరు రేషన్ డీలర్ల పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దుకాణానికి వచ్చిన కార్డుదారుల వద్ద వేలిముద్ర తీసుకుని, వారికి బియ్యం ఇవ్వకుండా కిలోకు రూ. 10 నుంచి రూ. 15 వరకు నగదు చెల్లిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా లబ్ధిదారులకు కేటాయించాల్సిన బియ్యం దుకాణం నుంచే అక్రమ మార్గాల్లో బయటకు వెళ్తోందన్న విమర్శలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపితే అసలు నిజాలు బయటపడే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

### ముందుగా రహస్య నిల్వలు.. తర్వాత మిల్లులకు తరలింపు

గ్రామాలు, పట్టణాల్లో సేకరించిన బియ్యాన్ని నేరుగా మిల్లులకు తరలించకుండా ముందుగా వేర్వేరు ప్రాంతాల్లో నిల్వ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత బొలేరో వంటి వాహనాల్లో వివిధ మార్గాల ద్వారా రైస్ మిల్లులకు చేరవేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తనిఖీల నుంచి తప్పించుకునేందుకే ఈ



పద్ధతిని అనుసరిస్తున్నట్లు చెబుతున్నారు. లబ్ధిదారుల నుంచి సేకరించే బియ్యం పరిమాణం, నిల్వ కేంద్రాలు, రవాణా మార్గాలపై అధికారులు నిఘా పెడితే ఈ అక్రమ చైన్ బయటపడుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### సీఎంఆర్ ధాన్యం తరలింపు. రేషన్ బియ్యంతో ఎఫ్‌సీఐకి అప్పగింత?

గత వానాకాలం, యాసంగి సీజన్లలో ప్రభుత్వం ఆయా మిల్లులకు కేటాయించిన సీఎంఆర్ ధాన్యం నుంచి తయారైన బియ్యాన్ని కొందరు అక్రమంగా వనపర్తి మరియు గద్వాల జిల్లాలకు తరలిస్తున్నారు అక్కడి నుంచి కర్ణాటక, తమిళనాడు వంటి పొరుగు రాష్ట్రాలకు తరలించి ఎక్కువ ధరలకు విక్రయించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనంతరం వాటి స్థానంలో సన్నధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లింగ్ చేసి, లేదా లబ్ధిదారుల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని ఉపయోగించి ఎఫ్‌సీఐకి అప్పగిస్తున్నారనే తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. ఇదే నిజమైతే ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ కొందరు మిల్లర్లు కోట్ల రూపాయలు గడిస్తున్నట్లేనని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు ప్రభుత్వానికి చెందిన బియ్యాన్ని బయట మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించడం, మరోవైపు తక్కువ ధరకు సేకరించిన రేషన్ బియ్యాన్ని తిరిగి ప్రభుత్వ వ్యవస్థకే అప్పగించడం ద్వారా భారీ లాభాలు ఆర్జిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### నిద్రలో యంత్రాంగమా.. సహకారమా?

జిల్లాలో బహిరంగంగానే రేషన్ బియ్యం కొనుగోలు, నిల్వ, రవాణా జరుగుతోందన్న ఆరోపణలు వస్తున్నప్పటికీ అధికారులు ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమాలను అరికట్టాల్సిన అధికార యంత్రాంగం నిద్రావస్థలో ఉందా? లేక అక్రమార్కులకు పరోక్షంగా సహకరిస్తోందా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ లావాదేవీలు, లబ్ధిదారులకు పంపిణీ అయిన బియ్యం వివరాలు, మిల్లుల స్టాక్, సీఎంఆర్ లెక్కలు, ఎఫ్‌సీఐకి అప్పగించిన బియ్యం నాణ్యత, రవాణా వివరాలపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామస్థాయి నుంచి మిల్లుల వరకు ఏర్పడినట్లు ఆరోపణలు వస్తున్న ఈ అక్రమ చైన్‌పై ప్రత్యేక బృందాలతో విచారణ జరిపి, నిజానిజాలు తేల్చాలని కోరుతున్నారు.

# రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి

## రాజకీయ ఖైదీల విడుదల ఐక్యవేదిక భాగస్వామ్య సంస్థల డిమాండ్.

అక్షర కలం ఇల్లెందు న్యూస్ :-

ఈనెల 29న హైదరాబాదులోని ఇందిరాపార్క్ రాజకీయ ఖైదీల విడుదల ఐక్యవేదిక నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం ఇల్లందు లోని అంబేద్కర్-కొమరం భీమ్ విగ్రహాల వద్ద గోడ పత్రికలు,కరపత్రాల విడుదల కార్యక్రమం రాజకీయ ఖైదీల విడుదల ఐక్యవేదిక భాగస్వామ్య సంఘాలైన సంస్థలు,వామపక్ష- కమ్యూనిస్టు పార్టీలు,వివిధ పౌర,ప్రజా సంఘాల,మానవ హక్కుల సంఘాలు,ఆదివాసి సంఘాలు,కులసంఘాల ఆధ్వర్యంలో జరిగింది. తుడుం దెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణాల లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నేత తుపాకుల నాగేశ్వరరావు, సిపిఎం నేత అబ్దుల్ నబీ, సిపిఐ మండల అధ్యక్షులు బొప్పిశెట్టి సత్యనారాయణ,సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ నాయకులు బి. రాంసింగ్ పౌర హక్కుల సంఘం నాయకులు ఉమామహేశ్వరరావు, తెలంగాణ ప్రజాఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామటెంకి అశోక్ కుమార్,తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంపిడి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు దుర్గారపు వీరభద్రం తదితరులు పాల్గొని మాట్లాడారు. జైలులో ఉన్న రాజకీయ ఖైదీలందరిని ముఖ్యంగా ఆదివాసీ ఖైదీలను బేషరతుగా విడుదల చేయాలని నాయకులు స్పష్టం చేశారు. ప్రజా సంఘాల నాయకులపై, మేధావులపై ముస్లిం మైనారిటీ రాజకీయ ఖైదీలపై మోపబడిన అక్రమ ఊపా తదితర కేసులు అన్నింటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల పైన నమోదు చేసిన కేసులు అన్నింటిని వెంటనే ఎత్తివేయాలని నాయకులు పేర్కొన్నారు. ఊపా చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు చతిస్గడ్,జార్ఖండ్, ఒడిశా,ఉత్తరప్రదేశ్,కేరళ, బెంగాల్,మహారాష్ట్ర,ఢిల్లీ తదితర జైలల్లో అన్యాయంగా, అక్రమంగా, ఎటువంటి బెయిల్ లేకుండా వందలాదిమంది రాజకీయ ఖైదీలు,ఆదివాసి ఖైదీలు జైల్లోలలో మగ్గుతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వారిని వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. అమాయకులను సంబంధంలేని వారిని కేసులతో సతాయిస్తూ,కొత్త కేసులు మోపుతూ జైళ్లలోనే నిర్బంధించడం ఎలా ప్రజాస్వామికం అవుతుందో పాలకులే చెప్పాలన్నారు. ఈ అన్యాయ అక్రమ ఊపా తదితర కేసుల నిర్బంధాలకు వ్యతిరేకంగా మనందరం ఐక్యంగా గొంతెత్తి రాజకీయ ఖైదీల విడుదలకై ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాల్సిన అత్యవసరాన్ని గుర్తిస్తూ ఆగస్టు 29న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఉదయం 10 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు జరిగే ధర్నాను పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వట్టం కన్నయ్య,పూణేం బాలకృష్ణ, దానసరి రామ్మూర్తి, తెలంగాణ ప్రజాఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్, సిపిఐ నాయకులు కే.సారయ్య, గణపారపు వెంకట నరసయ్య, దేవరపల్లి శంకర్, భాష శ్రీను,ఈసం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# పండుగ సాయన్నకు ప్రభుత్వ గౌరవం.. ముదిరాజ్ సంఘం హర్షం



గద్వాల్ టౌన్ అక్షర కలం:

పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుని జీఓ 1217 విడుదల చేయడంపై జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రులు వాకిటి శ్రీహరి ముదిరాజ్, పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. గద్వాల పట్టణంలోని తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం కమిటీ హాల్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కబీర్ దాస్ నరసింహులు మాట్లాడుతూ పండుగ సాయన్న వంటి ప్రజా వీరుడి పోరాటం, త్యాగాలను ప్రభుత్వం అధికారికంగా గుర్తించడం ముదిరాజ్, బహుజన సమాజానికి గర్వకారణమన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన పండుగ సాయన్న జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన జయంతిని అక్టోబర్ 22న, వర్ధంతిని డిసెంబర్ 10న అధికారికంగా నిర్వహించాలన్న ముదిరాజ్ సమాజం చిరకాల ఆకాంక్ష నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏ కేటగిరీలోకి మార్చాలని ప్రజా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోట జనార్ధన్, రిటైర్డ్ మున్సిపల్ ఉద్యోగి రాములు, జిల్లా యువజన అధ్యక్షుడు అడ్వకేట్ పాండు, కౌన్సిలర్ నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బర్ శీను, దడవై నరసింహ, డబ్బులేటి నరసింహ, చాపల చిన్న, లక్ష్మణ్, బాలు, కిట్టు, గజ, మహేష్, గద్వాల పట్టణ యువజన అధ్యక్షుడు రఘు, శివ, వెంకటేష్, నాగేంద్రబాబు, కబీర్ దాస్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాదు.. దోపిడీ పాలన: రామాంజనేయులు



గద్వాల్ టౌన్ అక్షర కలం:

రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదని, దోపిడీ పాలన అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు విమర్శించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 22ఏ నిషేధిత భూముల జాబితా రూపకల్పనలో జరిగిన తప్పిదాలు, అక్రమ చేర్పులు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం గద్వాల కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌కు రామాంజనేయులు, బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో 22ఏ నిషేధిత భూముల జాబితా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భూదోపిడీకి పాల్పడుతోందని ఆరోపించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్షమాపణలు చెప్పడం ద్వారా ఈ వ్యవహారంలో అక్రమాలు జరిగినట్లు ప్రభుత్వమే అంగీకరించినట్లయిందని విమర్శించారు. ఏళ్ల తరబడి భూములను సాగు చేసుకుంటున్న రైతులు, సామాన్య ప్రజలు నిషేధిత జాబితాలో భూములు తప్పుగా చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తప్పుగా 22ఏ జాబితాలో చేర్చిన భూములను వెంటనే పరిశీలించి అర్హులైన భూ యజమానులకు న్యాయం చేయాలని కోరారు. భూముల రికార్డుల్లో జరిగిన మార్పులు, చేర్పులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 22ఏ పేరుతో అక్రమాలకు పాల్పడితే ప్రజల తరఫున బీజేపీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమీక్ష నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అక్కల రమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహ, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు దరూర్ కిష్టన్న, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, కౌన్సిలర్ పాల్గొన్నారు.

# ట్రీ పార్క్‌లో పిచ్చి మొక్కల తొలగింపు

గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

గద్వాల్ పట్టణంలోని 36వ వార్డు వడ్డేవీధిలో ఉన్న ట్రీ పార్క్‌లో పిచ్చి మొక్కలు, కలుపు మొక్కలు విపరీతంగా పెరగడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న 36వ వార్డు బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ కమ్మరి సునీత రాము శనివారం ట్రీ పార్క్‌ను పరిశీలించారు. వార్డు ప్రజల ఆరోగ్యం, పార్క్ పరిశుభ్రతను దృష్టిలో పెట్టుకొని అక్కడ పెరిగిన పిచ్చి మొక్కలు, కలుపు మొక్కలను మున్సిపల్ సిబ్బంది సహకారంతో తొలగించేలా చర్యలు చేపట్టారు. పార్క్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆరోగ్యకరమైన పరిసరాలు ఏర్పడతాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కమ్మరి సునీత రాము మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని, చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. కాలుష్య నివారణకు మొక్కలు, చెట్లు ఎంతో ఉపయోగపడతాయని, ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పార్కుల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ట్రీ పార్క్‌లో పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పార్క్‌లో క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.






# మార్కెట్ అభివృద్ధికి రూ.1.04 కోట్లు



మహబూబ్‌నగర్, ఆగస్టు 22 (అక్షర కలం):

జాతీయ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రభుత్వం రూ.1.04 కోట్ల నిధులు మంజూరు చేయడంతో మార్కెట్ ప్రాంగణంలో రెండు షెడ్ల నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. రైతులు, వ్యాపారులు, హమాలీలు, మార్కెట్ సిబ్బందికి మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఈ నిర్మాణాలు చేపడుతున్నట్లు మార్కెట్ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

మార్కెట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించేందుకు కృషి చేసిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఎన్నం శ్రీనివాస్‌రెడ్డికి మార్కెట్ కమిటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను గజమాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మార్కెట్ ప్రాంగణంలో రెండు షెడ్ల నిర్మాణం పూర్తయితే వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు, రైతుల రాకపోకలు, హమాలీల పనులకు మరింత సౌకర్యం కలగనుందని వారు పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం పట్ల రైతులు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, సిబ్బంది, హమాలీలు, కూలీలు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్న వారు: ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి, మేయర్ మమతా శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి, మూడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, కార్పొరేటర్లు పిట్ల యాదయ్య, జహీరా సిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు మైత్రి యాదయ్య, ముదిరాజ్, డైరెక్టర్లు రామస్వామి ముదిరాజ్, కే.బాలకృష్ణయ్య, అచ్చన్న, మసూద్, శంకర్‌నాయక్, రామకృష్ణ, లక్ష్మి నరసింహారెడ్డి, డీఎం బాలమణి, కార్యదర్శి విజయలక్ష్మి, పర్యవేక్షకులు వెంకటమ్మ, పుష్పలత, దినేష్, పాలమూరు విశ్వవిద్యాలయ నాయకులు ప్రకాష్, రాము, అశోక్‌తో పాటు కరిదార్లు, గుమస్తాలు, దడవాయిలు, హమాలీలు, చాట కూలీలు, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం

### హన్వాడలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల నియామక పత్రాల పంపిణీ



హన్వాడ. ఆగస్టు 22 .అక్షర కలం : పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మహబూబ్‌నగర్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి అన్నారు. హన్వాడ మండల కేంద్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి, మూఢ చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మారేపల్లి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేలా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో కృషి జరుగుతోందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇల్లు కేవలం ఒక నిర్మాణం కాదని, అది వారి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మైత్రి యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. మహేందర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి జె. వెంకటయ్య, మహిళా అధ్యక్షురాలు నవనీత, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామీణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు విద్యా వాలంటీర్లు

### 35 మందితో ప్రయోగం విజయవంతం.. 100 మందితో విస్తరణ

### మహబూబ్‌నగర్ నమూనాను దేశానికి ఆదర్శంగా నిలుపుతాం

### -- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

### శతశాతం కార్యక్రమం అద్భుతం

### -- కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్. ఆగస్టు 22 అక్షర కలం :

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యా వాలంటీర్ల వ్యవస్థను విస్తృతంగా అమలు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తన సొంత నిధులతో చేపట్టిన 'శతశాతం' కార్యక్రమంలో భాగంగా తొలుత 35 మంది విద్యా వాలంటీర్లతో చేపట్టిన ప్రయోగం మంచి ఫలితాలు ఇచ్చిందని, ఇప్పుడు 100 మందితో మరింత విస్తరిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం భవిష్యత్తులో రాష్ట్రానికే కాకుండా దేశానికి ఆదర్శంగా నిలవాలన్నదే లక్ష్యమన్నారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నూతనంగా ఎంపికైన విద్యా వాలంటీర్ల ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులను చిన్ననాటి నుంచే గమనిస్తూ వారి ఆలోచనా విధానం, ప్రవర్తన, చదువుపై ఆసక్తిని పరిశీలించాలని సూచించారు. సరైన సమయంలో మార్గనిర్దేశం చేయకపోతే పిల్లలు చెడు మార్గం వైపు వెళ్లే అవకాశముందని పేర్కొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

విద్యా వాలంటీర్లు కేవలం పాఠాలు చెప్పడంతో తమ బాధ్యత ముగిసిందని భావించరాదని యెన్నం అన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తున్నారా.. ఇంటి పనులు చేస్తున్నారా.. ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తున్నారా.. ప్రవర్తన ఎలా ఉంది.. చదువులో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వంటి అంశాలను నిశితంగా గమనించాలన్నారు. వాటిని ఉపాధ్యాయులతో పంచుకోవడం ద్వారా విద్యార్థుల సమస్యలను సకాలంలో పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు.

ఉపాధ్యాయులకు బోధనతో పాటు పాఠ్య ప్రణాళికలు, పరీక్షలు, వివిధ నివేదికలు వంటి అనేక బాధ్యతలు ఉంటాయని తెలిపారు. ఈ నేపథ్యంలో వాలంటీర్లు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తే విద్యా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందన్నారు.

సాంకేతికతతో మెరుగైన బోధన

విద్యార్థులకు చిన్న వయసు నుంచే పాఠ్యాంశాలపై అవగాహన, భావనలపై పట్టు కల్పించేందుకు ఆధునిక బోధనా పద్ధతులను



అందుబాటులోకి తెస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. త్రిమితీయ యానిమేషన్లు, డిజిటల్ బోధన, యానిమేటెడ్ పుస్తకాలు, డిజిటల్ బోర్డుల వినియోగంతో విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, ఆలోచనా శక్తిని పెంచవచ్చన్నారు.

ప్రయోగాత్మక బోధనా విధానాలతో పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతలోనూ మెరుగైన ఫలితాలు సాధించామని చెప్పారు. మూస పద్ధతులకు భిన్నంగా పరిశోధనాత్మకంగా, ఫలితాలు నిరూపితమైన విధానాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

100 పాఠశాలల్లో అమలు

గత ఏడాది 30 ప్రభుత్వ పాఠశాలల్లో 'శతశాతం' కార్యక్రమాన్ని అమలు చేసి మంచి ఫలితాలు సాధించినట్లు యెన్నం తెలిపారు. ఉత్తీర్ణతపై అనుమానాలున్న కొందరు విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించడం, 16 మండలాల్లో 16 మంది ఉత్తమ ప్రతిభ కనబర్చడం కార్యక్రమ విజయానికి నిదర్శనమన్నారు. ఈ ఏడాది 100 పాఠశాలలకు కార్యక్రమాన్ని విస్తరిస్తున్నామని, సుమారు 16 వేల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు.

గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని చెప్పారు. ఉపాధ్యాయులు, వాలంటీర్లు, విషయ నిపుణులు సమష్టిగా పనిచేస్తే మహబూబ్‌నగర్ విద్యా రంగంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు.

'అద్భుత కార్యక్రమం'

కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ విద్యా వాలంటీర్ల కార్యక్రమం అద్భుతమైనదని కొనియాడారు. నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఫలితాలు ఒక్కరోజులో రావని, నిరంతర కృషి తర్వాత వచ్చే ఫలితాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయని చెప్పారు.

ఒక గ్రామం నుంచి ప్రారంభమయ్యే విద్యా విప్లవం మండలం, జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. మహిళలను విద్యా వాలంటీర్లుగా నియమించడం ద్వారా విద్యార్థులకు మరింత భద్రతతో కూడిన సహాయక వాతావరణం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంఓ సుధాకర్‌రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ సమన్వయకర్త రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు ప్రశాంతంగా నిర్వహించాలి

### శాంతి కమిటీ సభ్యులు యువతకు మార్గదర్శకంగా నిలవాలి

### మత సామరస్యం, సోదరభావం కాపాడాలి

### నకిలీ వార్తలు, రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు: ఎస్పీ డి.జానకి

మహబూబ్‌నగర్ . ఆగస్టు 22 అక్షర కలం :

మత సామరస్యం, సోదరభావంతో రాబోయే అన్ని పండుగలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ డి.జానకి సూచించారు. పండుగల వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అన్ని వర్గాల ప్రజలు సంయమనం పాటించాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో నకిలీ వార్తలు, రెచ్చగొట్టే పోస్టులను ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కవాతు మైదానం హాలులో ఎస్పీ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. రాబోయే వివిధ మతాల పండుగల నేపథ్యంలో శాంతిభద్రతలు, మత సామరస్యం, ప్రజల మధ్య ఐక్యత తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

జిల్లాలో అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవం, సోదరభావంతో పండుగలు జరుపుకుంటూ ప్రశాంత వాతావరణాన్ని కొనసాగిస్తున్నారని ఎస్పీ తెలిపారు. గతంలో పోలీసుశాఖకు అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారం అభినందనీయమన్నారు. అదే స్ఫూర్తితో రాబోయే పండుగలను కూడా ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

యువతకు దిశానిర్దేశం చేయాలి

శాంతి కమిటీ సభ్యులు, మతపెద్దలు, సమాజ పెద్దలు, ప్రజాప్రతినిధులు యువతకు మార్గదర్శకంగా నిలవాలని ఎస్పీ సూచించారు. యువతలో సామాజిక బాధ్యత, మత సామరస్యం, సోదరభావం పెంపొందించేలా అవగాహన కల్పించాలన్నారు. యువత ఎలాంటి వివాదాలు, గొడవలకు దూరంగా ఉండేలా పెద్దలు దిశానిర్దేశం చేయాలని పేర్కొన్నారు.

ధ్వని పరికరాల వినియోగంపై నియంత్రణ

పండుగల సమయంలో డీజేలు, అధిక శబ్దంతో కూడిన ధ్వని పరికరాలను నిబంధనలకు విరుద్ధంగా వినియోగించవద్దని ఎస్పీ స్పష్టం చేశారు. అధిక శబ్దంతో వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ప్రజల ఆరోగ్యం, ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని నిబంధనలకు అనుగుణంగా ధ్వని పరికరాలను వినియోగించాలని సూచించారు.

నకిలీ వార్తలపై నిఘా

సామాజిక మాధ్యమాలను బాధ్యతగా వినియోగించాలని ఎస్పీ తెలిపారు. ఒక మతం లేదా వర్గానికి వ్యతిరేకంగా ఉన్న




సమాచారాన్ని ప్రచారం చేయడం, నకిలీ వార్తలను వ్యాప్తి చేయడం, నిర్ధారణ లేని సమాచారాన్ని ఇతరులకు పంపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతి సమాచారాన్ని నిజమని నమ్మకుండా వాస్తవాలను నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలని సూచించారు.

పండుగల సమయంలో మత విద్వేషాలు, అపోహలు, ఉద్రిక్తతలకు దారితీసే సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దన్నారు. నకిలీ వార్తలు, రెచ్చగొట్టే పోస్టులు ప్రచారం చేసే వారిపై పోలీసుశాఖ నిఘా ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వదంతులను నమ్మొద్దు

వదంతులు, అనుమానాస్పద సమాచారం లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలు దృష్టికి వస్తే వాటిని నమ్మకుండా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఎస్పీ కోరారు. ప్రతి ఒక్కరూ సంయమనం పాటిస్తూ పరస్పరం గౌరవించుకోవాలని, పోలీసుశాఖకు సహకరించాలని సూచించారు.

సమావేశంలో పాల్గొన్న వివిధ మతాల మతపెద్దలు, శాంతి కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో మతాల మధ్య ఉన్న సోదరభావం, ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పండుగలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసుశాఖకు పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుశాఖ అప్రమత్తంగా ఉంటుందని, పండుగల సందర్భంగా అవసరమైన భద్రతా చర్యలు చేపడతామని ఎస్పీ డి.జానకి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, జడ్చర్ల పట్టణ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, ఆర్ఐ కృష్ణయ్య, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు యాదిరెడ్డి, ఎంఐఎం అధ్యక్షుడు హాదీ, జడ్చర్ల పట్టణ హిందూ, ముస్లిం మతపెద్దలు, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు రాములు యాదవ్, కార్పొరేటర్లు, శాంతి కమిటీ సభ్యులు, వివిధ మతాల మతపెద్దలు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

### అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగిపోకుండా చర్యలు

### ప్రజలకు వాస్తవ సమాచారాన్ని చేరవేయడంలో మీడియాదే కీలక పాత్ర

### 1,15,851 మంది ఓటర్లకు నోటీసులు జారీ

అక్షర కలం నాగర్ కర్నూల్ ప్రతినిధి :

క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న బీఎల్‌వోల ప్రక్రియ, మీడియా సమావేశంలో జిల్లాలోని వివరాలను వెల్లడించిన, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ నాగర్‌కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంలో మీడియా ప్రతినిధులు కీలక పాత్ర పోషిస్తున్నారని, మరింత విస్తారంగా అవగాహన కల్పించేలా పోషించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ఉద్దేశం అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో కొనసాగించడం, అర్హత ఉన్న ఏ ఒక్కరి ఓటు హక్కు కోల్పోకుండా చూడటమేనని, ప్రజల్లో ఎలాంటి అపోహలు, అనుమానాలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వాస్తవ సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని మీడియాకు సూచించారు. శనివారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లాలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మీడియా సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇప్పటివరకు చేపట్టిన చర్యలు,



గుర్తించిన ఓటర్ల వివరాలు, నోటీసుల జారీ, బూత్ లెవల్ అధికారుల ద్వారా కొనసాగుతున్న క్షేత్రస్థాయి కార్యక్రమాలను ఆయన మీడియా ప్రతినిధులకు వివరించారు.ప్రజలకు ప్రభుత్వ, ఎన్నికల ప్రక్రియలకు సంబంధించిన సమాచారాన్ని వేగంగా, విస్తృతంగా చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. ముఖ్యంగా ఎస్ఐఆర్ వంటి విస్తృత స్థాయిలో జరుగుతున్న ప్రక్రియపై ప్రజలకు సరైన సమాచారం అందించేందుకు పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, ఇతర ప్రసార మాధ్యమాలు తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో గతంలో 880 పోలింగ్ కేంద్రాలు ఉండగా ప్రస్తుతం 910 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుని ప్రస్తుత ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.నాగర్‌కర్నూల్ జిల్లాలో నెల రోజుల పాటు జిల్లాలో అధికారులు ఓటర్ జాబితా సవరణలకు సంబంధించిన దరఖాస్తులకు హియరింగ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు, అర్హులైన ఓటర్లు తమ పేర్లు, చిరునామా, వయస్సు తదితర వివరాలను ఓటర్ జాబితాలో పరిశీలించుకోవాలని సూచించారు. వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే సవరణలు, మార్పులు, చేర్పులు లేదా తొలగింపులకు సంబంధించి నిర్ణీత దరఖాస్తులను సమర్పించాలని కోరారు. ఈ పరిశీలనలో భాగంగా 2002 నాటి ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ కాని 13,216 మంది ఓటర్లను గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా ఓటర్లు సమర్పించిన ఎన్యుమరేషన్ ఫారాల్లో ప్రస్తుతం నమోదైన ఇంటి పేరు, తండ్రి పేరు, తల్లి పేరు, చిరునామా తదితర వివరాలను 2002 నాటి ఓటర్ల జాబితాలోని వివరాలతో సరిపోల్చి పరిశీలించినట్లు చెప్పారు. ఈ వివరాల విశ్లేషణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మరో 1,02,635 మంది ఓటర్లను గుర్తించినట్లు కలెక్టర్ వివరించారు. రెండు విభాగాల్లో గుర్తించిన ఓటర్లను కలిపి జిల్లాలో మొత్తం 1,15,851 మంది ఓటర్లను గుర్తించినట్లు వెల్లడించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో గుర్తించిన 1,15,851 మంది ఓటర్లకు గత రెండు రోజులుగా నోటీసులు జనరేట్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సంబంధిత బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు నోటీసులు అందజేస్తూ, అవసరమైన వివరాలను తెలియజేసే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో కొనసాగిస్తున్నారని చెప్పారు.నోటీసులు అందిన ఓటర్లు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల వివరాలను మరింత స్పష్టంగా ధ్రువీకరించేందుకు, జాబితాలో అర్హులైన ఓటర్లను నిర్ధారించేందుకు ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు వివరించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే భారత ఎన్నికల సంఘం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అందువల్ల అర్హత ఉన్న ఏ ఒక్కరి ఓటు కూడా అనవసరంగా తొలగిపోకుండా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి దశలోనూ అవసరమైన పరిశీలన, ధ్రువీకరణ చేపడుతున్నామని, ఓటర్లకు సంబంధించి అందుబాటులో ఉన్న వివరాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం మాత్రమే తదుపరి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో ఉండేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు.

# ప్రగతి ఫలాలు ప్రతి గడపకు,ఇంటికి అందజేస్తా.. వొడితల ప్రణవ్..




### - ఇంటి,ఇంటికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రణవ్.
### - గ్రామాలలో సమస్యలు తీరుస్తాం..
### - లస్మక్కపల్లిలో విద్యార్థులతో మధ్యాహ్న భోజన పరిశీలన..

**వీణవంక ఆగస్టు 22 ( అక్షర కలం ):**

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న క్రమంలో గ్రామాలలో చాలా వరకు సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున వీణవంక మండలం బేతిగల్, వల్భాపూర్, నర్సింగాపూర్, లస్మక్కపల్లి, వీణవంక, రామకృష్ణాపూర్, కొండపాక, హిమ్మత్ నగర్, శ్రీరాములపేట, నర్సింహులపల్లి, చల్లూర్, మామిడాలపల్లి, ఎల్బాక, గంగారం, బొంతుపల్లి, ఘన్ముక్ల, మల్లన్నపల్లి గ్రామాలలో 19 లక్షల విలువ చేసే 49 చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటి, ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఇంటి ఇంటికి వెళ్తున్న క్రమంలో ఆపద,కష్ట సమయంలో మమ్మల్ని ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతూ తమ సంతోషాన్ని తెలిపారు. అనంతరం దేశాయిపల్లి గ్రామంలో మీడియా



సమావేశాన్ని నిర్వహించారు ప్రణవ్,ఆయన మాట్లాడుతూ గడిచిన రెండున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమం,అభివృద్ధి అందజేస్తున్నామని దాంతోపాటు పరిస్థితి బాగోక ఆసుపత్రుల పాలైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆసరగా నిలుస్తున్నామని అన్నారు. లస్మక్కపల్లి గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

విదేశీ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డిని ఆపడం బీజేపీ కుట్ర..

తెలంగాణలో చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్తే దానికి అనుమతి ఇవ్వకపోవడం రాజకీయ కుట్రగా అభివర్ణించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.. ముఖ్యమంత్రి హోదాలో విద్యా శాఖ మంత్రిగా అక్కడ విద్యాసంస్థలు సందర్శించి విద్యార్థులకు ఇప్పుడు అందిస్తున్న విద్యతో పాటు ఇంకా మెరుగైన మౌలిక వసతులు అందించేలా కృషి చేస్తే తెలంగాణ విద్యాసంస్థ దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుందని భయంతో ఆపేశారని, ఇది బీజేపీ పార్టీకి తగదని హెచ్చరించారు. ఇలాంటి కుట్రలకు భయపడే లేదని విద్యార్థుల భవిష్యత్ కోసం పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచులు, ఉప సర్పంచులు కలకొండ సరోజనమధుకర్ రెడ్డి , జడల శ్రీకాంత్, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, మసాడి చొక్కారావు, మడ్డి మహేష్, మడ్డి అనిల్, గొట్టే సుజాత, చౌటపల్లి రంజిత్, వైద్య సాయికిరణ్, కంబాల సంపత్, మడ్డి రాజనీకాంత్, గుజ్జుల అమరేందర్ రెడ్డి, మోరే అరుణ్, వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## బేతిగల్ కల్వర్టు మరమ్మతుకు వినతి



**వీణవంక, ఆగస్టు 22 ( అక్షర కలం ):**

వీణవంక మండలం బేతిగల్ ఊర చెరువు మత్తడి వద్ద కల్వర్టు ప్రమాదకరంగా మారడంతో ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై అదేవిధంగా బేతిగల్ సబ్ స్టేషన్ వెళ్లే దారికి బిటి రోడ్డు మంజూరు కోసం శనివారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మసాడి చొక్కారావు, ఉపసర్పంచ్ మడ్డి మహేష్, గ్రామశాఖ అధ్యక్షులు మడ్డి అనిల్, నవీన్, గొట్టే సుజాత, చౌటపల్లి రంజిత్, అమరేందర్ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

## అన్ని వయస్సుల వారికి ఫిజికల్ లిటరసీని అందించడమే లక్ష్యం.

### ----యువతతో పాటు చిన్నారులు, వృద్ధులు కూడా శారీరక చైతన్యాన్ని పెంపొందించుకోవాలి.

**రంగారెడ్డి అక్షర కలం**

తెలంగాణలో అన్ని వయస్సుల ప్రజలకు 100 శాతం ఫిజికల్ లిటరసీ అందించడమే యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ( వై ఐ పి ఈ ఎస్ యు ) లక్ష్యమని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. కిషోర్ గోపీనాథన్ తెలిపారు.జిల్లా స్థాయిలో ఫిజికల్ లిటరసీ కార్యక్రమం అమలుపై యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో, ఇంటర్నేషనల్ ఫిజికల్ లిటరసీ అసోసియేషన్ సహకారంతో శనివారం రాష్ట్ర స్థాయి వర్చువల్ ఓరియంటేషన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో




అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డా. కిషోర్ గోపీనాథన్ మాట్లాడుతూ ఫిజికల్ లిటరసీ అనేది కేవలం యువత క్రీడల్లో పాల్గొనేందుకు మాత్రమే ఉద్దేశించినది కాదని, చిన్నారులు, యువత, వృద్ధులు సహా అన్ని వయస్సుల వారు శారీరక చైతన్యాన్ని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకునేలా చేయడమే యూనివర్సిటీ లక్ష్యమని తెలిపారు. ఆధునిక క్రీడలతో పాటు గ్రామస్థాయిలో సాంప్రదాయ క్రీడలను కూడా ప్రోత్సహించి, ప్రజల్లో శారీరక చైతన్యాన్ని పెంపొందించాలని సూచించారు. ఫిజికల్ లిటరసీని అంతర్జాతీయ స్థాయిలో మరింత విస్తృతం చేసేందుకు ఇంటర్నేషనల్ ఫిజికల్ లిటరసీ అసోసియేషన్‌తో యూనివర్సిటీ భాగస్వామ్యం చేసుకుందని తెలిపారు. ప్రతి జిల్లాలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారులు సమన్వయంతో అన్ని వయస్సుల ప్రజలకు ఫిజికల్ లిటరసీని చేరువ చేసేలా కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని వైస్ ఛాన్సలర్ సూచించారు. జిల్లా స్థాయి ఫిజికల్ లిటరసీ కోఆర్డినేటర్లు కీలక పాత్ర పోషిస్తూ జిల్లా కలెక్టర్, సామాజిక ప్రభావశీలులు, వివిధ ప్రచార కార్యక్రమాలతో సమన్వయం చేసుకోవాలని, అవసరమైన డేటాబేస్‌ను రూపొందించుకుని వనరుల వ్యక్తులుగా వ్యవహరించాలని తెలిపారు.ఇంటర్నేషనల్ ఫిజికల్ లిటరసీ అసోసియేషన్ గవర్నెన్స్ ు హెచ్ఆర్ ప్రతినిధి అమిత్ మాలిక్ మాట్లాడుతూ ఇప్పటివరకు 50 దేశాల్లో ఫిజికల్ లిటరసీ కార్యక్రమాన్ని స్వీకరించినట్లు తెలిపారు. ఫిజికల్ లిటరసీ అనేది శరీరం, మనస్సు, హృదయం సమన్వయంతో కూడిన ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ మూడు అంశాలే ప్రతి వ్యక్తి ఫిజికల్ లిటరసీ ప్రయాణానికి పునాదులని వివరించారు.ఫిజికల్ లిటరసీ అనేది కేవలం యువతకు సంబంధించిన క్రీడా కార్యకలాపం కాదని, అన్ని వయస్సుల వారు ప్రతిరోజూ చురుకుగా ఉండి తమ శారీరక దృఢత్వాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అవసరమైన జీవన విధానమని అమిత్ మాలిక్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి, శ్రీమతి ఎస్. స్వర్ణలత, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామారావు, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీమతి జి. శాంతి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం, హాస్టల్‌ను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ రాజు గౌడ్



**జగిత్యాల /కథలాపూర్,ఆగస్టు 22: (అక్షర కలం)**

కథలాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను గౌరవ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజనం నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం మోడల్ స్కూల్ హాస్టల్‌ను తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో నరేందర్, మండల విద్యాధికారి, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయఅభివృద్ధిపనులను పరిశీలించిన. ఎమ్మెల్యే డా,,తెల్లం.వెంకట్రావు,

**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి



వారిదేవస్థానంలోజరుగుతున్నఅభివృద్ధి పనులనుస్థానికఎమ్మెల్యేడాక్టర్ తెల్లం.వెంకట్రావు,పరిశీలించారు.

ఆలయఅభివృద్ధిపనులనుత్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచిస్తూ,పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులనుసమయానుకూలంగాపూర్తి చేయాలనిదగ్గరుండిపర్యవేక్షించారు.

ఆలయ అభివృద్ధి పనులువేగవంతం చేసి, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,యూత్.యకులు,తదితరులుపాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా 22ఏ నిషేధిత భూముల జాబితాల నుంచి భూములను తొలగించాలి :

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి**



జగిత్యాల ఆగస్టు 22 (అక్షర కలం) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 22 ఏ నిషేధిత భూముల జాబితాలలో తప్పిదాలు జరిగినట్టు రెవెన్యూ మంత్రి అంగీకరించారుని అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను బహిర్గతం చేయాలని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని 22 ఏ జాబితాను గ్రామాల వారిగా, సర్వేనెంబర్ల వారిగా, ప్రభుత్వ అసైన్డ్ భూములను కూడా ప్రజలకు అందుబాటులో ఉంచాలని అదేవిధంగా తప్పిదాలకు సంబంధించిన శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని నైతిక బాధ్యత వహించి ఆయన రాజీనామా చేయాలని బిజెపి డిమాండ్ చేస్తూ జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏవో వినతి పత్రం శనివారం వినతి పత్రాన్ని సమర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నలవాల తిరుపతి, దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి సుంకేట దశరథరెడ్డి,కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, కస్తూరి సత్యం, పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జగిత్యాల రూరల్ అధ్యక్షులు ఇట్నేని రమేష్,అర్బన్ అధ్యక్షులు గడ్డం రామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కాయితి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జాయిగూడెం ఆశ్రమ హస్టల్ ను ఆకస్మికంగా తనిఖి చేసిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య.

**అక్షర కలం ఇల్లందు న్యూస్ :-**

ఇల్లందు మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల ను శనివారం ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధ్యార్ధులకు అందుతున్న మధ్యాహ్న భోజనం మెను పై ఎమ్మెల్యే ఆరా తీశారు. విధ్యార్ధులతో కలిసి హస్టల్ లో భోజనం ఆరగించారు. హస్టల్



ను,తరగతి గదులను పరిశీలించారు రాత్రి వేళ హస్టల్ నుండి విద్యార్థులు బయటకు వెళ్ళడంపై సంబంధిత అధికారిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. విధ్యార్ధులకు అందవల్సిన మౌళిక వసుతుల కల్పనలో విధ్యాభోధన లో ఎటువంటి లోటుపాట్లు జరిగిన ఉపాధ్యాయులందరినీ సస్పెండ్ చేయిస్తానని హెచ్చరించారు. హస్టల్ లో విధ్యార్ధులకు అందించే మధ్యాహ్న భోజనం తయారుచేసే,వడ్డించే సిబ్బందితోనూ మాట్లాడి వంట చేసే పరిసర ప్రాంతాలను కలియ తిరిగారు,అనంతరం విద్యార్ధులతో కలిసి సంపక్తి భోజనం ఆరగించారు. కొద్ది రోజులలో డైనింగ్ హాల్, అందరికి సరిపడా మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తానని విధ్యార్ధులకు హామి ఇచ్చారు. హస్టల్ లో విధ్యార్ధులకు అందుతున్న విధ్యా, మౌశిక వసుతులపై ఆరా తీశారు. విధ్యా యొక్క ప్రాముఖ్యతను విధ్యార్ధులకు గుర్తు చేసారు. అనంతరం హస్టల్ ఉఫాధ్యాలతో సమావేశం నిర్వహించి, కొద్ది రోజుల క్రితం రాత్రి వేళ హస్టల్ నుండి కొందరు విధ్యార్ధులు బయటకు వెళ్ళడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసారు. విధ్యార్ధులకు ప్రజా ప్రభుత్వం కల్పిన మౌళిక అవసరాలు కల్పన విషయంలో, విధ్య విసయంలో ఏలాంటి లోటు పాట్లు జరిగితే తక్షణమే ఉఫాధ్యాలందరిని సస్పెండ్ చేయించేందుకు వెనుకాడమని హెచ్చరించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు ఇల్లందు సొసైటి చైర్మెన్ మెట్ల రామక్రిష్ణ, బొజ్జాయిగూడెం ఉప సర్పంచ్ అరెం కిరణ్, బొజ్జాయిగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మూగల మల్లేష్, గౌతం రాజ్ తదితరులు ఉన్నారు.

## 24,25 తేదీలలో జరిగే 48గం,,ల దీక్షలలో పాల్గొంటామని ఎంపీఓకి వినతి

**అక్షర కలం/ కారేపల్లి:**



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ఆగస్టు 24,25 తేదీల్లో ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే 48 గంటల దీక్షలలో పాల్గొంటామని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్)జ×ుఖ సిఐటియు అనుబంధం) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు అనేక సంవత్సరాలుగా జీవో నెంబర్ 51 ప్రకారం మల్టీపర్పస్ విధానం తో వెట్టిచాకిరి చేస్తున్నారని ఈ జీవోను సవరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ పిఆర్సి లో గ్రామపంచాయతీ కార్మికులను గుర్తించాలని, కనీస వేతనం అమలు చేయాలని, కార్మికులకు నేరుగా వేతనాలను వారి అకౌంట్లో జమ చేయాలని, అక్రమంగా తొలగిస్తున్న కార్మికులకు అండగా ప్రభుత్వం నిలవాలని సర్పంచుల పై ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోవాలని పని భారం తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని కే నరేంద్ర డిమాండ్ చేశారు. కలెక్టర్ ఆఫీసుల ముందు జరిగే 48 గంటల ధర్నాన్ని జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ కార్మికులకు ఈ నరేంద్ర పిలుపునిచ్చారు. సమర్పించిన వారిలో మండల కార్యదర్శి ఎస్ నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు బోల్ల కొమరయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆధర్ల గౌతం తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు యూడిఐడి ప్రత్యేక క్యాంపు తేదీలో మార్పు.....

**మెదక్, ఆగస్టు 22( అక్షర కలం )**

దివ్యాంగులకు యూడిఐడి శిబిరం క్యాంపు ఏర్పాటుపై జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా ఈనెల 26 తేదీన దివ్యాంగుల యూ డి ఐ డి క్యాంప్ నిర్వహించబడునని ప్రకటన జారీ చేయడం జరిగిందని. చెప్పారు. ఈనెల 26 వ తేదీన మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉన్న నేపథ్యంలో దివ్యాంగుల యు డి ఐ డి శిబిరాన్ని ఆగస్టు 25వ తేదీన ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మెదక్ నందు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. నూతన చేయూత పెన్షన్ల దరఖాస్తులు ఈనెల 31న ముగుస్తున్న నేపథ్యంలో దివ్యాంగులు ఇంకా యూడిఐడి ధృవీకరణ పత్రం రానివారు, ఆదివారం ఆగష్టు 25 సాయంత్రం వరకు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వారికి సోమువారం స్లాట్ బుక్ అవడం జరుగుతుందని మంగళవారం (25.08.2026) నాడు మెదక ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నందు శిబిరం జరుపబడునన్నారు.యు డి ఐ డి దరఖాస్తు చేసుకున్న వారికి డి ఆర్ డి ఎ కార్యాలయం నుండి, మండల ఏపీఎం నుండి క్యాంపు నిర్వహణ సమాచారం తెలపబడునని శ్రీనివాసరావు పేర్కొన్నారు.




## డిప్యూటీ సీఎం చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్: (అక్షర కలం ) ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శనివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఐఏఎస్ ఆఫీసర్స్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ది హాన్స్ ఇండియా ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇండియా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, జాతీయస్థాయి మీడియా ఎడిటర్ల చేతుల మీదుగా శ్రీనివాస్ గౌడ్ అవార్డును స్వీకరించారు.






# సులబ్ కార్మికులకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలి

## ఆరు నెలలుగా జీతాలు లేక కార్మికుల ఇబ్బందులు

**మందమర్రి, ఆగస్టు 22 అక్షర కలం:**



సింగరేణి ఏరియా పరిధిలోని రామకృష్ణాపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలలో పనిచేస్తున్న సులభ్ కార్మికులకు గత ఆరు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే కార్మికులకు వేతనాలు చెల్లించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు ఎండి జాఫర్, కార్యదర్శి టి శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న కార్మికులను సులభ్ సంస్థ గానీ, సింగరేణి యాజమాన్యం గానీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జీతాలు ఇవ్వమని అనేకసార్లు కోరినప్పటికీ సింగరేణి డబ్బులు ఇవ్వడం లేదంటూ సులభ్ సంస్థ జీతాలు ఇవ్వకుండా దాటవేస్తోందని తెలిపారు. ఐఎఫ్టియు డిమాండ్ చేయడంతో గత ఏడు నెలల నుండి రావాల్సిన జీతాల్లో ఒక నెల జీతం మాత్రమే చెల్లించి, ఆరు నెలల జీతాలు బకాయిలుగా ఉంచారన్నారు. కేవలం సులభ్ సంస్థ మీదనే ఆధారపడి బతుకుతున్న కార్మికులకు ఆరు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి కార్మికులు ఆందోళనకు సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. వెంటనే కార్మికులకు ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులు చేయబోయే ఆందోళనలకు సులభ్ సంస్థ, సింగరేణి యాజమాన్యమే బాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు డివిజన్ నాయకులు ఆర్ అజయ్, ఎస్ కనకయ్య, ఎం సారయ్య, ఈ పద్మ, సునీత, మహేశ్వరి లు పాల్గొన్నారు.

# 24 నుండి ఆటో డ్రైవర్ల నిరవధిక బంద్ ను విజయవంతం చేయండి



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22:**

రాష్ట్రవ్యాప్తంగా ఆటో, వ్యాన్, క్యాబ్ డ్రైవర్ల న్యాయమైన సమస్యల పరిష్కారానికై ఆగస్టు 23 అర్ధరాత్రి నుండి నిర్వహించ తలపెట్టిన నిరవధిక బంద్ కు అన్ని వర్గాల ప్రజల సహకరించి బంద్ ను విజయవంతం చేయాలని టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఠాకూర్ మణిరామ్ సింగ్ పిలుపునిచ్చారు. జిల్లాలోని బెల్లంపల్లిలో గల తెలుగుదేశం పార్టీ అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి కార్యాలయంలో శనివారం యూనియన్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించగా, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మణిరామ్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని లేబర్ కమిషనర్, రవాణా శాఖ మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్లినా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అందుకు నిరసనగా ఆగస్టు 23 అర్ధరాత్రి నుండి నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నట్లు సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. ఈ సమ్మె కు పాఠశాల బస్సుల డ్రైవర్లు సైతం మద్దతు ప్రకటించారని, దీనివల్ల విద్యాసంస్థలకు ఇబ్బందులు తప్పవని, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మారుమూల పల్లెల్లో బస్సు, అంబులెన్స్ సౌకర్యం లేక ఆటోలే దిక్కు అని, ప్రభుత్వం వెంటనే సమ్మె నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు ఓ జీవరత్నం, పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు ముదిగంటి దామోదర్ రెడ్డి, పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22:**



జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్, మంచిర్యాల మండలాల తహశీల్దార్ కార్యాలయాలను సందర్శించి ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గుర్తించిన అనామోలీస్ ను పరిశీలించి, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను చేపట్టాలని, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. తహశీల్దార్ కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న ధ్రువపత్రాల సంబంధిత దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసి నిర్ణీత సమయంలోగా జారీ చేయాలని తెలిపారు. సాదా బైనామా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులను అనుసరించి పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్ వ్యవహారాలను త్వరితగతిన పరిష్కరించి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ఎస్ఐఆర్ ప్రక్రియతో పాటు రెవెన్యూ సంబంధిత పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల త పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22:**

నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి లింగం రవి ఆరోపించారు. జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్‌లో శనివారం ఏఐవైఎఫ్ తాండూర్ మండల 3వ మహాసభ కొండు సాయికుమార్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ముందుగా లింగం రవి సంఘం జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2014లో ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోదీ ప్రభుత్వం, ఉద్యోగాలు ఇవ్వకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ, ఉన్న ఉద్యోగాలను తొలగిస్తోందని ఆరోపించారు. కులం, మతం పేరుతో యువతను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, విద్య, వైద్యం, ఉపాధి అందరికీ సమానంగా అందాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఐవైఎఫ్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏఐవైఎఫ్ తాండూర్ మండల నూతన అధ్యక్షురాలుగా సూరం సాయి రాణి, ఉపాధ్యక్షులుగా బొందుగుల నరేష్, కార్యదర్శిగా కొండు సాయికుమార్, సహాయ కార్యదర్శిగా కర్సింగ తిరుపతి, కోశాధికారిగా రాదండి నాగలక్ష్మి ల తోపాటు 11 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్, జిల్లా సమితి సభ్యులు భయ్యా మొగిలి, సాలిగామ సంతోష్, తాండూర్ మండల సహాయ కార్యదర్శి నరాల ప్రహ్లాద్, కోశాధికారి పత్తి శంకర్ లు పాల్గొన్నారు.




# అక్రమ ఫార్మ్ హౌస్ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

## తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్

**మందమర్రి, ఆగస్టు 22 అక్షర కలం:**



మందమర్రి శివారు సర్వే నెంబర్ 347/2లోని 3 ఎకరాల 20 గుంటల భూమిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఫార్మ్ హౌస్ నిర్మాణం జరుగుతుందని, ఇది 1/70 చట్ట నిబంధనలకు సైతం విరుద్ధమని వెంటనే ఆ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఈ భూమి చట్టపరమైన స్థితి, నిర్మాణ అనుమతులను అధికారులు తక్షణమే సమగ్రంగా పరిశీలించాలని, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని కోరారు. చట్ట ప్రకారం భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని, అక్రమ నిర్మాణాన్ని తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆ భూమిని భూమిలేని పేద ప్రజలకు, అర్హులైన నిరుపేద కుటుంబాలకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# సండ్రోన్ పల్లి రైతు వేదికలో డిజిటల్ వ్యవసాయంపై శిక్షణ



**మందమర్రి, ఆగస్టు 22 అక్షర కలం:**

మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ వారిచే శనివారం డిజిటల్ వ్యవసాయం – రైతు సేవల్లో సాంకేతికత, ఆధునిక వ్యవసాయానికి కొత్త దిశ అనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ హాజరై, మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం, మొబైల్ యాప్‌లు, ఇంటర్నెట్, ఉపగ్రహ చిత్రాలు, డిజిటల్ సేవలను ఉపయోగించి వ్యవసాయాన్ని మరింత సులభతరం, సమర్థవంతం, లాభదాయకంగా మార్చడమే డిజిటల్ వ్యవసాయమని వివరించారు. డిజిటల్ వ్యవసాయంలో ముఖ్యమైన సేవల్లో భాగంగా రైతు రిజిస్ట్రీ లో రైతుల వివరాలు భూమి పంటలకు సంబంధించిన సమాచారాన్ని డిజిటల్ గా నమోదు చేస్తారని తెలిపారు. డిజిటల్ పంట నమోదు లో భాగంగా పంటల సర్వే, సాగు చేసిన పంటల వివరాలను డిజిటల్ విధానం నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎరువుల బుకింగ్ సేవల్లో భాగంగా ఎరువులను డిజిటల్ విధానంలో బుక్ చేసుకోవడం జరుగుతుందని వివరించారు. వాతావరణ సమాచారంలో భాగంగా వర్షపాతం, ఉష్ణోగ్రత, వాతావరణ హెచ్చరికల ఆధారంగా పంటల నిర్వహణ సులభతరం అవుతుందని తెలిపారు. డిజిటల్ మార్కెట్ సమాచారంతో పంటల ధరలు, మార్కెట్ డిమాండ్, విక్రయ అంశాలు తెలుసుకోవచ్చునని వివరించారు. మొబైల్ వ్యవసాయ సలహాలతో చీడపీడలు, వ్యాధులు, ఎరువులు, పంటల యాజమాన్యంపై నిపుణుల సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సేవల వల్ల రైతులకు చాలా ప్రయోజనాలు కలుగుతాయన్నారు. సమయానికి వ్యవసాయ సమాచారం, సరైన పంట యాజమాన్య నిర్ణయాలు, ఇన్ పుట్ ఖర్చుల తగ్గింపు, మార్కెట్ సమాచారంతో మెరుగైన విక్రయ నిర్ణయాలు, ప్రభుత్వ సేవలను సులభంగా పొందడం వంటివి కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం రాజశేఖర్, ఎస్ కనకరాజు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కృషి సఖిలు, రైతులు పాల్గొన్నారు.

## 27న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మహా ధర్నా

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22:**



ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఆగస్టు 27న నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి (టిజిఈజేఏసి) జిల్లా నాయకులు తెలిపారు. మహా ధర్నాకు అనుమతి కోరుతూ టిజిఈజేఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి కే వనజా రెడ్డి లు శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల సహాయ పోలీసు కమిషనర్ (ఏసిపి) ప్రకాష్ లను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయం, జిల్లాలోని అన్ని వర్గాల ఉద్యోగుల అభీష్టం మేరకు మహా ధర్నాను శాంతియుతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, న్యాయమైన డిమాండ్లను త్వరగా పరిష్కరించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉద్యోగుల సమస్యలను ప్రతిబింబించే ఉద్యోగుల గొంతుక పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు శ్రీనివాస్ దేశ్‌పాండే, అత్తె నడిమెట్ల సత్యనారాయణ, ఎండీ యూసఫ్, రాజేందర్, వసంత్ లు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరిని గౌరవిద్దాం... సంతోషంగా బ్రతుకుదాం...

## రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక

**మందమర్రి, ఆగస్టు 22 అక్షర కలం:**

సమాజంలో తోటి వారిని గౌరవించుకుంటూ సంతోషంగా బ్రతకాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక తెలిపారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభ కార్యక్రమానికి మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఎ వీరయ్య, శారదా దేవి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల జిల్లా రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్, మందమర్రి కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇంచార్జ్ జడ్జ్ కె నిరోష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య లతో కలిసి హాజరై, గౌరవ వందనం స్వీకరించి మొక్కలను నాటారు. అనంతరం 3 మతాల పెద్దల సమక్షంలో కోర్టు భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక మాట్లాడుతూ, కోర్టు భవనాన్ని ప్రారంభించే కార్యక్రమాన్ని పండుగలా జరుపుకోవడం



ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పక్కవారిని గౌరవించాలని, సమాజంలో గొడవలకు, కేసుల నమోదుకు మనలోని అహం ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరు ఒక్క క్షణం ప్రశాంతంగా ఆలోచిస్తే ఎలాంటి గొడవలకు అవకాశం ఉండదని తెలిపారు. మన ధర్మాలు, గ్రంధాల ప్రకారం ప్రజలలో శాంతి లేకపోవడమే శాంతి భద్రతల విఘాతానికి ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని తెలిపారు. న్యాయస్థానాలలో కేసులలో వాయిదా కాలాన్ని తగ్గించి త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రజలు చిన్న చిన్న విషయాలను పట్టించుకోకుండా అందరితో స్నేహభావంతో మెలగాలని, చైతన్యవంతంగా, శక్తివంతంగా, ఆనందంగా బ్రతకాలని తెలిపారు. సింగరేణి కార్మికుల గురించి మాట్లాడుతూ చీకటిలో భూమి పొరల్లో చెమటోడ్చి కష్టపడి దేశానికి వెలుగులు నింపుతున్నారని, వారి శ్రమ గుర్తించదగినదని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి పట్టణాలలో కోర్టు భవనాలను ప్రారంభించడం ద్వారా కేసుల పరిష్కారం మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. జిల్లాలో అవసరమైన న్యాయస్థానాలు, న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ ప్లీడర్లు, అందుబాటులో ఉన్నారని, కేసుల పరిష్కారంలో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అంతకుముందు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయస్థానాల అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలి

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

## జిల్లా కలెక్టర్ కార్యాలయం గేటుకు వినతిపత్రం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22:**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 22ఏ నిషేధిత భూముల జాబితా లో జరిగిన అక్రమాలు, తప్పిదాల పై సమగ్ర విచారణ జరిపించాలని అదే విధంగా 22 జిఓ లో తప్పిదం జరిగిందని ఒప్పుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు డిమాండ్ చేశారు. శనివారం బీజేపీ నాయకులు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించడానికి వెళ్లగా పోలీసులు అడ్డుకోవడంతో రఘునాథ్ వెరబెల్లి, నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు



ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పోలీసుల తీరును నిరసిస్తూ వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం గేటుకు కట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువెళ్తున్న బీజేపీ నాయకులను అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా శాంతియుతంగా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడానికి వెళ్తున్న బీజేపీ నాయకులను పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ జిఓ ల పేరిట పేద, మధ్య తరగతి ప్రజల భూములు లాక్కోవడానికి ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే దోపిడీ పార్టీ అని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన 22 జిఓ లో అనేక తప్పిదాలు ఉన్నాయని స్వయంగా రాష్ట్ర మంత్రులు ఒప్పుకున్నారని, 22 జిఓ లో జరిగిన తప్పిదాలకు, జరిగిన అక్రమాలపై వెంటనే విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, దీనికి బాధ్యత వహిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, పెద్దపల్లి పురుషోత్తం, ఎనగందుల కృష్ణ మూర్తి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, పట్టి వెంకట కృష్ణ, రమణ రావు, కమలాకర్ రావు, ఆకుల అశోక వర్ధన్, ఆడే ప్రేమ్ సింగ్, పచ్చ సప్న రాణి, బొడ్డు రఘునందన్, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం సల్ల సాయి కిరణ్ లు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955